VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయం

విశాలాంధ్ర

Regd No. H. 203

సంపుటి 16, సంచిక 90 | విజయవాడ 23—6—1966 గురువారం | 6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

కుష్ఠు సమస్త మేహ వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మా లెప్రిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథరచయిత రామగుప్త
అమర జ్యోతి పాడక్ట్స్ మార్కాపురం. కర్నూలు జిల్లా

కేరళలో 12 వేల స్కూళ్ళ మూసివేత

ఉపాధ్యాయుల కోర్కెలను ఆమోదించడానికి బదులు ప్రభుత్వ దుష్టచర్య

తిరువనంతపురం, జూన్ 22

ట్రైనింగ్ విద్యాలయాలతోసహా ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, మొత్తం 12 వేల స్కూళ్ళను ఈరోజు కేరళలో మూసివేశారు

ఈ రోజునుంచి తమ కోర్కెల సాధనకు సమ్మె చేస్తామని ఉపాధ్యాయులు స్పష్టంచేసిన ఫలితంగా నేటినుంచి విద్యాలయాలను మూసివేయమని ప్రభుత్వం ఉత్తర్వులు యిచ్చింది.

తిరిగి ప్రభుత్వం ఉత్తర్వులు యిచ్చే వరకు విద్యాలయాలు మూసివేయబడే వుంటాయి.

ప్రభుత్వ ఉత్తర్వులు అందని విద్యాలయాలకొన్ని తెలిపివున్నా ఉపాధ్యాయులు ఎవరూ రానందున అవి పనిచేయలేవు.

కేరళ ఉపాధ్యాయులకు యింటిఅద్దె అలవెన్సు మంజూరు చేయడం సాధ్యంకాదని నేడు కేరళ పాఠశాలల మేనేజర్ల అసోసియేషన్ ప్రతినిధివర్గానికి గవర్నరు శ్రీ భగవాన్‌సహాయ్ తెలిపారు.

ఉపాధ్యాయులకు ఇంటిఅద్దె అలవెన్సు యిస్తే, దానిని ఎస్. జి. వో లకు కూడ వర్తింపజేయాల్సి వుంటుందని దీనికిగాను ప్రభుత్వానికి యేడాదికి రు. 5 కోట్లు అదనపు వ్యయమవుతుందని, ఈ సొమ్మును రాబట్టడానికి తగిన వనరులు లేని కారణంగా ఈ కోర్కెను తీర్చడం సాధ్యం కాదని ఆయన చెప్పారు.

ఉద్యోగ విరమణ వయస్సును 55 నుంచి 58 కి పెంచాలని మేనేజర్ల అసోసియేషన్ ప్రతినిధి వర్గం గవర్నరుకు విజ్ఞప్తి చేసింది.

ఉపాధ్యాయులు ప్రత్యక్ష కార్యాచరణను విరమించుకోనేలాచూడవలసిందిగా గవర్నరు తెలిపారు.

సామ్రాజ్యవాదుల సాయంపై ఆధారపడరాదని సుకర్నో

జకార్తా, జూన్ 22

సామ్రాజ్యవాదుల సాయంపై ఆధారపడటానికి తిరస్కరించాలని ఇండోనీషియా అధ్యక్షులు సుకర్నో నేడు ప్రజా సలహా సమితి సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

స్వశక్తిపై ఆధారపడే విధానానికి ప్రాముఖ్యత యివ్వాలని, ధరల పెరుగుదలను నిరోధించి, విదేశీ ఋణాలను తీర్చివేయటానికి జాతీయ సంపదను అభివృద్ధి చేయాలని అన్నారు.

వచ్చే నెలలో ఇండోనీషియా ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం సంపాదించటం కోసం. సోవియట్ యూనియన్, పశ్చిమ యూరప్ దేశాలకు రెండు ప్రతినిధివర్గాలు బయలుదేరుతున్నాయి.

తెల్లని యూనిఫారంలో సలహా సమితి సమావేశంలో పాల్గొన్న సుకర్నో తమ ప్రసంగంలో యిలా అన్నారు.

"శరీరాన్ని నిర్బంధంలో వుంచవచ్చు లేదా కాల్చివేయవచ్చు. కాని వ్యాకంత్వ కాంక్షను ఎవరూ నిర్బంధించలేరు. స్వాతంత్ర్య పరిరక్షణకోసం చేసే కృషి అమరం. సలహాదారులుగా నా జీవితాన్ని అసత్కార్యానికే వినియోగించాను. అవసరమయిన శక్తిని దేవుడు ప్రసాదించితే మిగతా జీవితాన్ని అదే కృషికి వినియోగిస్తాను.

జీవితపర్యంతం నన్ను అధ్యక్షునిగావుంచవలసిందిగా ఇదివరకటి సమావేశంలో సమితి సమావేశం నిర్ణయించింది. కాని జీవిత పర్యంతం అధ్యక్ష పదవికి వుండటానికి వీలుకాదంటే, ఎన్నికయిన సంస్థ పాత నిర్ణయాన్ని మార్చవచ్చు.

సమాజంలో ప్రగతిశీల శక్తులన్నీ, నాతో వున్నవని పూర్తిగా విశ్వసిస్తున్నాను.

అన్ని రంగాలలో నాయకత్వ బాధ్యతలను సంపూర్ణంగా నెరవేర్చుతున్నాను. సలహా సమితి చేయవలసిందల్లా స్థూలంగా ఏ విధానాన్ని అధ్యక్షులు అనుసరించాలి అని మాత్రమే.

ఇండోనీషియా ప్రజా సలహా సమితి అధ్యక్షుడుగా మాజీ రక్షణ మంత్రి నసూతియన్ ఎన్నికయ్యారని జకార్తా రేడియో ప్రకటించింది. ఈ పదవికి ఆయన పేరు వక్కటే ప్రతిపాదించబడింది అని పేర్కొన్నది.

సుకర్నో విదేశాలలో వున్నప్పుడుగాని, లేక అస్వస్థులుగా వున్నప్పుడుగాని, ప్రజా సలహా సమితి అధ్యక్షుని, దేశాధ్యక్షునిగా నియమించవచ్చు.

జనరల్ సుహార్తో ను కార్యనిర్వాహక అధ్యక్షుడిగా సలహా సమితి ధృవీకరించింది.

సమితి సమావేశం నిన్నప్రారంభమైంది.

సమితి చేసిన ఈ నిర్ణయాల వల్ల మితవాద వర్గం బలపడటానికి దోహదం చేస్తుందని యిక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

కార్యనిర్వాహణ బాధ్యతలను సుహార్తోకు అప్పగిస్తూ సుకర్నో మార్చి 11 వ తేదీన యిచ్చిన తాఖీదును యిప్పుడిక రద్దుచేయటం అసాధ్యమని పరిశీలకులు అంటున్నారు.

సుకర్నో బుధవారం నాడు సలహా సమితిలో ప్రసంగిస్తారు.

మలేషియాను అణిచివేయటానికని, ఏర్పాటు చేసిన ప్రత్యేక సైనికదళాన్ని త్వరలో రద్దు చేస్తామని సహాతియాన్ అన్నారు.

చైనా తన వైఖరిని మార్చుకుంటే ఆ దేశంతో స్నేహం నెరపటం సాధ్యమేనని ఆయన అన్నారు.

సమితిసమావేశం భవనంచుట్టూ సాయుధ శకటాలు టాంకులతో భారీ ఎత్తున కాపలా వుంచారు.

155 గంటలు ఏకబిగిన నడవటానికి యత్నం

బాల్టిమోరు, జూన్ 22

ఏకబిగిన ఆగకుండా 155 గంటలు నడిచి ప్రపంచరికార్డును సాధించడానికినిశ్చయించుకున్న జెమ్‌షెడ్‌పూర్‌వాసి హర్బన్‌సింగ్, నిన్నటికి 100 గంటలు నడిచాడు. రికార్డును సాధించడానికి మరో 55 గంటలు నడవాల్సి వుంది.

హర్బన్‌సింగ్ వయస్సు 27 సంవత్సరాలు. ఈయన 5 అడుగుల 6 అంగుళాల గల సామాన్య కాయుడు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెటలర్జీ ఉద్యోగి.

సైనిక కవాతు మైదానంలో ఆయన తన నడకను సాగిస్తున్నారు.

పిబ్రవరిలో ఈయన ఒకసారి ప్రపంచ రికార్డు స్థానానికి యత్నించి 143 గంటలు నడిచిన తర్వాత కూలిపోయాడు.

కీళ్ళలో బాధ ఎక్కువయ్యిందని, నరాలు పీకుతున్నవని ఆయన చెప్పారు.

అత్యవసర స్థితి రద్దుకుమాజీన్యాయ శాఖమంత్రిడిమాండ్

కలకత్తా, జూన్ 21

అత్యవసర పరిస్థితిని తక్షణం రద్దుచేయాలని మాజీ న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ డిమాండ్ చేశారు. అత్యవసర పరిస్థితిని ఇక ఏమాత్రం కొనసాగించరాదని అన్నారు.

ఏప్రిల్ నెలలో అత్యవసర అధికారాలను ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని, పరిస్థితులో ఏరకటయిన ఉద్రిక్తతవున్నా లేక ఆహార ధాన్యాల వసూలీలోపంవల్ల దేశంలో అలజడివున్నా, అత్యవసరచట్టాన్ని వినియోగించటం అసంగతమని అన్నారు.

అత్యవసర చట్టాన్ని కొనసాగించటం తగదని, పార్లమెంటులో ప్రతిపక్షలేకుండా పోయిన కాంగ్రెస్ వాదులు, చెప్పారని అన్నారు.

యదార్థంగా అత్యవసర పరిస్థితి పోయిన తర్వాత, ఇంకా అత్యవసర చట్టాన్ని కొనసాగించటంవల్ల. రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడుతుందని, 19 వ నిబంధనలో రాజ్యాంగం గ్యారంటీ చేసిన ప్రాథమిక పౌరహక్కులకు విఘాతం కల్గుతున్న దన్నారు.

పౌరహక్కులు, అత్యవసర పరిస్థితి రక్షణచట్టం, అనే అంశాలపై విద్యార్థుల సభలో శ్రీ సేన్ మాట్లాడుతూ. అవసరాన్ని మించి క్షణంసేపు కూటా అత్యవసరచట్టం ఉండరాదని అన్నారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ సి. డి. హిమత్ సింగ్ ఈ సభకి అధ్యక్షత వహించారు.

పంజాబ్ సమస్యపై జూలై 4 న కేంద్ర మంత్రివర్గ చర్చ

న్యూఢిల్లీ, జూన్ 22

కేంద్ర హోంమంత్రి శ్రీ నందా ఢిల్లీలో లేని కారణంగా నేటి ఉదయం కేంద్ర మంత్రివర్గం సమావేశమయినప్పుడుపంజాబ్ సమస్య చర్చకురాలేదని తెలుస్తున్నది.

శ్రీ నందా ఇప్పుడు కాశ్మీర్‌లో పర్యటిస్తున్నారు.

కేంద్ర మంత్రివర్గం ఈనెల జూలై 4న సమావేశమైనప్పుడు పంజాబ్‌లో రాష్ట్రపతి పాలనను నెలకొల్పుటమా లేదా అనే విషయాన్ని చర్చిస్తారు.

ఐ. యల్. ఓ. లో అమెరికాకి ఎదురుదెబ్బ

(ఐ. పి. పి. విలేకరి)

జెనీవా, జూన్ 22

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ. యల్. ఓ.) 50 వ మహాసభ ప్రారంభంలోనే అమెరికా ట్రేడ్ యూనియన్ సంస్థకు (ఎ. యఫ్. యల్-సి. ఐ. ఓ.) దిగ్భ్రమ కల్గించే ఎదురు దెబ్బలు రెండు తగిలాయి.

మహాసభ అధ్యక్ష స్థానానికి అమెరికా బలపర్చిన డెన్మార్క్ ప్రతినిధి పోర్సెల్ ప్రతినిధి లియోనార్డ్‌జాన్ చేతిలో పరాజయం పొందారు. దానితో ఉక్రోశం పొందిన అమెరికా ప్రతినిధులు మహాసభ నుంచి కేటు చేశారు. కాని ముందు ముందు ఐ.ఎల్.ఓలో అమెరికాకి యింకా గట్టి దెబ్బలు తగలటం తప్పదు.

ఐ. యల్. ఓ. గవర్నింగ్‌బాడీకి జరిగిన ఎన్నికల్లో సోవియట్ ప్రతినిధి ఏమినోవ్ మెక్సికో ప్రతినిధిని ఓడించి ఎన్నికయ్యారు కమ్యూనిస్టు దేశ ప్రతినిధి ఐ. యల్.ఓ. లో ఉన్నత స్థానానికి ఎన్నిక కావటం ఇదే ప్రథమం.

ఐ. యల్. ఓ. తో తెగతెంపులుచేసుకోవాలనే ఆలోచన అప్పుడే అమెరికా ట్రేడ్ యూనియన్ వర్గాలలోని కొందరిలోప్రారంభమయ్యింది. అయితే ఆ విషయమై అప్పుడే ఒక నిర్ణయానికి రావటం జరగదంటున్నారు.

ఐ. యల్. ఓ. కార్యనిర్వాహక సిబ్బంది అంతా పశ్చిమ దేశాలపక్షంగావున్నదృష్ట్యా, ఆ పరిస్థితి యింకా రాలేదని అనుకుంటున్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీ రాజకీయ తీర్మానపూర్తి పాఠం

3,4,2 పేజీలలో

సోవియట్‌కు కెనడా గోధుమల సరఫరా

ఉభయ దేశాలమధ్య ఒప్పందం

మాస్కో, జూన్ 20

రానున్న 3 సంవత్సరాలలో సోవియట్ యూనియన్‌కు రు. 33 కోట్ల 60 లక్షల బుషెల్స్ (సోవియట్ కొలత) గోధుమలను, సిండికి అమ్మడానికి 80 కోట్ల డాలర్ల ఒప్పందాన్ని సోవియట్‌తో కెనడా చేసుకున్నదని నేటిరాత్రి యిక్కడ ప్రకటించారు.

అంతర్జాతీయ వాణిజ్య చరిత్రలో యీ గోధుమల ఒప్పందం చాలపెద్దదని కెనడా అధికారులు వర్ణించారు.

ఈ ఒప్పందంపై గత శనివారంనాడు కెనడా గోధుమబోర్డు చీఫ్ కమిషనర్, సోవియట్ ధాన్యవిభాగపు ఏజన్సీ అధ్యక్షులు సంతకాలు చేసారని కెనడా వాణిజ్యమంత్రి నేటిరాత్రి ప్రకటించారు.

మానవ జాతికి మహోపచారం

వియత్నామ్‌లో అమెరికా పైశాచిక చర్యలకు మచ్చుతునక : వియత్‌కాంగ్ గెరిల్లాల పెడలకు తాళ్ళుపోసి బలి పశువులుగా తోలుకొని పోతున్న ఘాతుక దృశ్యం

విశాలాంధ్ర దినపత్రిక 15 వజన్మదినోత్సవం

అభ్యుదయ ప్రజాతంత్ర ఉద్యమాలకై పత్రిక ఇతోధిక కృషికి దీక్షాధారణ

విజయవాడ, జూన్ 22

శ్రామికవర్గ ప్రయోజనాలకోసం, జాతీయ ప్రయోజనాల కోసం, సోషలిస్టు సమాజ నిర్మాణంకోసం విశాలాంధ్ర దినపత్రిక గత 14 సంవత్సరాలుగా ఏవిధంగా నిర్విరామ కృషిచేసిందో అదే విధంగా ఇక ముందుకూడా కృషిచేస్తుందనీ, నేటి క్లిష్ట పరిస్థితులలో అభ్యుదయ ప్రజాతంత్ర శక్తుల సమీకరణకు కృషి చేయగలదనీ నేడు జరిగిన విశాలాంధ్ర 15 వ జన్మదినోత్సవ సభలో సంపాదకులు, మేనేజర్లు, కార్మిక ప్రతినిధులు ప్రతిజ్ఞచేశారు.

జన్మదినోత్సవ సభకు ప్రత్యేకాహ్వానితులుగా వచ్చిన విశాలాంధ్ర విజ్ఞాన సమితి పాలకవర్గ సభ్యులు శ్రీ పి. వి. రాఘవయ్యగారు మాట్లాడుతూ జాతీయ దిన పత్రికగా విశాలాంధ్ర ప్రజల ప్రయోజనాలకు జాతీయ సమైక్యతకోసం ఇక ముందుకూడా యిలాగే కృషి చేస్తుందని తమ ఆశాభావంతెలిపివారు.

విశాలాంధ్ర కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ సభకు శ్రీ కంఠంపాటి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సభలో కార్మికులు, మేనేజర్లు, సంపాదకులు పాల్గొన్నారు.

శ్రీ పి. వి. రాఘవయ్యగారు తమ ప్రసంగంలో తెలుగు దేశం చిన్నాభిన్నంగా వున్న పరిస్థితుల్లో ఆంధ్ర దేశాన్ని సమైక్య పరచి విశాలాంధ్ర స్థాపనకు విశాలాంధ్ర పత్రిక ఎనలేని కృషి చేసిందనీ శ్రామికవర్గ కోర్కెల కోసం ముందు త్రేతేలో నిలబడి పనిచేస్తున్న పత్రిక విశాలాంధ్రదేనని అన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికరావటం దురదృష్టకరమనీ, ఈ చీలికను అధిగమించి ప్రజా ఉద్యమాలద్వారా మన లక్ష్యాలను బలంగా నెరవేర్చాలన్నారు.

సహాయ సంపాదకులు శ్రీ పరకాలపట్టాభిరామారావు మాట్లాడుతూ శ్రామికవర్గ ప్రయోజనాలకు, జాతీయ ప్రయోజనాలకు, పోషిత్సు సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టు ఉద్యమ ప్రారంభం నుంచి పార్టీ పత్రికలు సరళ శక్తి, స్వతంత్రతారవళి, ప్రజాశక్తి నేడు విశాలాంధ్ర ఏవిధంగా అనేక చిక్కులను ఎదుర్కొంటూ నిర్విరామకృషి చేస్తువచ్చినదీ వివరించారు. విదేశీ సామ్రాజ్యవాదులకు గుత్త పెట్టుబడిదారీవర్గాలకు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లొంగుబాటు చూపుతున్న పరిస్థితుల్లో, దేశ అఖండత, రాజకీయ స్వాతంత్ర్యాల రక్షణకోసం, శ్రామికవర్గ ప్రయోజనాలకోసం, పెట్టుబడిదారీ పోకడలనీ, ఈ లక్ష్యసాధనకు విశాలాంధ్ర తన కర్తవ్యాన్ని నిర్వహించగలదనీ అన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమాన్ని దీర్ఘకాలమార్క్సిస్టు కమ్యూనిస్టులు ఎన్ని విధాల కార్యకలాపాలు ఒడిగట్టినా విశాలాంధ్ర పత్రిక అజేయంగా సాగగలదన్నారు.

స్టాఫ్ కమిటీ కార్యదర్శి శ్రీ కొప్పరాజు సుబ్బారావుగారు మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం పోరాడే పత్రిక ఎదుర్కోవలసిన కష్టాలన్నిటినీ ఎదుర్కొనవలసి వస్తున్నదనీ పాఠకులోగ దమనీదనే పత్రికాభివృద్ధి ఆధారపడి ఉందని అన్నారు.

ఉపసంపాదకులు శ్రీ టి.ఎస్. నరసింహారావుగారు మాట్లాడుతూ కష్టజీవుల కోసం పనిచేయడమే ప్రధాన లక్ష్యంగా విశాలాంధ్ర తన సమ్మిళితధర్మాన్ని నిర్వర్తిస్తున్నదన్నారు.

ప్రెస్ కార్మికుల తరపున శ్రీ గుమిరాజు సుబ్బారావుగారు మాట్లాడుతూ కార్మికవర్గ ప్రయోజనాలకోసం పాటుపడుతున్న విశాలాంధ్ర పత్రిక లక్ష్యసాధనకు తాము సిరం తరం కృషి చేస్తామని సహకరిస్తామనీ అన్నారు.

సభాధ్యక్షులు శ్రీ కంఠంపాటి సత్యనారాయణగారు మాట్లాడుతూ ప్రజాతంత్రవాదులకు నేపథ్యయడంలో విశాలాంధ్ర దినపత్రిక కాలుదీసిందనీ, పత్రికను ఇంకా పటిష్టతో ముందుగా అభివృద్ధి చేయడానికి మరింత పటుదలతో కృషి చేయాలనీ అన్నారు.

శ్రీ టి. ఎస్. నరసింహారావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది. సభముందు అల్పాహార విందు జరిగింది.

రష్యా నాయకులతో డిగాల్ చర్చలు

మాస్కో, జూన్ 22

ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగోల్ ఈ రోజు తిరిగి సోవియట్ అగ్రనాయకులతో క్రెమ్లిన్‌లో సంభాషణలు ప్రారంభించారు. ఆసియా సమస్యలు. సోవియట్ - ఫ్రాన్స్‌ల మధ్య సహకారం ఈనాటి చర్చలలో ప్రధాన పాత్ర వహించినట్లు తెలుస్తోంది.

సోవియట్ తరఫున బ్రెజ్నెవ్ కొసిగిన్, పోడ్గార్నీలు చర్చలలో పాల్గొన్నారు.

ఫ్రాన్స్ సోవియట్ విదేశాంగ మంత్రులు మ్యాన్లీ గ్రోమీకోలుకూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

డిగోల్ మాస్కోవచ్చి నేటికి మూడు రోజులయ్యింది.

తొలివార్త

మాస్కో, జూన్ 21

ఫ్రెంచ్ అధ్యక్షులు జనరల్ డిగోల్ నేడు యిక్కడ సోవియట్ ప్రభుత్వ పార్టీనాయకులతో అంతర్జాతీయ సమస్యలపై సంభాషణలు ప్రారంభించారు.

ఈ సంభాషణల ప్రారంభంలోనే ఆయన పశ్చిమజర్మనీ నాయకులు కూడా ఫ్రాన్స్ వలెనే సోవియట్ యూనియన్‌తో సమాధ్యయోత్పాదకు ప్రయత్నించడం అవసరమని స్పష్టంచేసినట్లు ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికలవారికి తెలియజేశారు.

ఈరోజు డిగోల్ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు లియోనిడ్ బ్రెజ్నెవ్‌తో సుమారు 3 గంటలపాటు ప్రాన్ పశ్చిమ యూరప్ సంబంధాలు, జర్మనీ యేకీకరణ సమస్యలగురించి చర్చించారు.

కూర్చు పశ్చిమ యూరపియన్ దేశాల మధ్య సంప్రతింపులు అవసరం. పశ్చిమ యూరప్ దేశాలన్నీ, పశ్చిమ జర్మనీతోసహా యీ విషయంలో ఫ్రాన్స్ అడుగుజాడలను అనుసరించాలి అని డిగోల్ బ్రెజ్నెవ్‌తో చెప్పారు.

బర్లిన్‌సంక్షోభ భద్రతకు సంబంధించిన విషయాలపై అత్యున్నత స్థాయిలో అఖిల యూరప్ సమావేశం జరగాలని సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రి గ్రోమీకో గత ఏప్రిల్ మాసంలో రోమ్‌లో చేసిన ప్రతిపాదన గురించి కూడా యీ సమావేశంలో చర్చ జరిగింది. అయితే యిరుమిశ్రంగా నిర్ణయాలు జరిగినట్లు మాత్రమే యేమీ తెలియరాలేదు.

బ్రెజ్నెవ్‌తో సంభాషణల అనంతరం డిగోల్. తమ సమావేశం జరిగిన భవనం వెలుపల చేరిన మూడు వేల మంది ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

ఉదయం మెరుపులతో ఆకస్మికంగా వచ్చిన వెన వర్షంలో తడుస్తూ ప్రజలు ఆ ప్రసంగం విన్నారు.

"మాస్కో పట్టణాలు, రష్యా పట్టణాలు సోవియట్ ఫ్రాన్స్ మైత్రి పట్టణాలు."అని ఆయన యింతోత్సాహంతోనినాదాలిచ్చారు.

తదనంతరం ఆయన మాస్కో నగరవ్యవస్థాపకుడు లెనిన్ సమాధి వద్ద పుష్పగుచ్ఛం వుంచారు.

పంజాబ్ మంత్రివర్గ రాజీనామా

రాష్ట్ర పునర్విభజన సజావుగా జరగటానికి తానీ పని చేశానని శ్రీ రాంకిషన్ ప్రకటన

చండీఘర్, జూన్ 22

రాంకిషన్ మంత్రివర్గంఈరోజు రాజీనామా చేసింది.

నేటి మధ్యాహ్నం ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రాంకిషన్ పత్రికలవారికి చెప్పారు.

రాంకిషన్ ముఖ్యమంత్రి బాధ్యతలను స్వీకరించి యిప్పటికి సుమారు 2 సంవత్సరాలు అయింది.

స్వచ్ఛందంగానే రాజీనామాను గవర్నర్‌కు అందజేశానని ఆయన అన్నారు.

రాజీనామాను అందచేసే ముందు ఆ విషయాన్ని నిన్నటిలో వున్న రాష్ట్ర గవర్నర్‌కు టెలిఫోన్‌ద్వారా తెలియచేశానని, రాజీనామా పత్రాన్ని వార్తాహరుడు నిన్నటి తీసుకు వెళుతున్నారని చెప్పారు.

మంత్రివర్గ సహచరులతో సంప్రదించిన అనంతరం రాజీనామా చేశానని అన్నారు.

రేపు మధ్యాహ్నానికి గవర్నర్ రాజీనామాకి వస్తారని రాజీనామాను ఇక ఆమోదించవలసింది గవర్నర్ అని చెప్పారు.

పంజాబ్‌లో రాష్ట్రపతిపాలన నెలకొల్పాలని కేంద్ర భావిస్తున్న దృష్ట్యా, రాజీనామా చేసారా అని అడిగిన ప్రశ్నకు పంజాబ్ పాలన విషయంలో తర్వాత చర్యలు తీసుకోవలసింది కేంద్ర ప్రభుత్వం అని జవాబు చెప్పారు.

ఆకస్మికంగా రాజీనామా చేయడానికి కారణం మేమిటని అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల దృష్ట్యా జాసీ రాజీనామా చేసానని అన్నారు.

పంజాబ్ రాష్ట్ర పునర్విభజన సజావుగా జరగడానికి తన చర్య తోడ్పడగలదని చెప్పారు.

ఐ. రా. స. జూన్ 22

బదాస పథకాన్ని కార్యదర్శి ఉఫాంట్ వచ్చే వేసవిలో సోవియట్ యూనియన్ సందర్శిస్తారని నేడిక్కడ అధికారికంగా ప్రకటించబడింది.

బదిలీతమైన, తేదీలతో కార్యక్రమం త్వరలో ప్రకటింపబడుతుంది.

10 రోజులుగా సాగుతున్న సింహళ తోట కార్మిక సమ్మె

కొలంబో, జూన్ 21

నెలకి 1½ రూపాయలు ప్రత్యేక జీవన భృతిని యివ్వాలని డిమాండ్ చేస్తూ సింహళ తోట కార్మికులు సమ్మె ప్రారంభించి నేటికి 10 రోజులు అయింది.

యూనియన్‌తో ఒప్పందానికి రావటానికి యజమానులు తిరస్కరిస్తున్నారు.

నాలు లక్షలమందికి పైగా సమ్మెలో పాల్గొంటున్నారని యూనియన్ ప్రకటించగా అంతమంది సమ్మెలో చేరలేదని యజమానులు అంటున్నారు. అయితే ఎంత మంది సమ్మె చేస్తున్నదీ యజమానులు చెప్పటం లేదు.

యూనియన్ కోర్కెలు అంగీకరిస్తూ, తేయాకు, రబ్బరు పరిశ్రమపై ఏటా 13.6 కోట్ల రూపాయలు అదనపుభారం పడుతుందని యజమానుల ప్రతినిధి చెప్పారు. ఫలితంగా పరిశ్రమ దెబ్బతింటుందనిఅన్నారు.

సింహళ వర్కర్స్ కాంగ్రెస్ సమ్మెలో పాల్గొనటంలేదు. అయితే ఆ యూనియన్ కార్మికులు కూడా సమ్మెలో కొందరు చేరుతున్నారని, సమ్మెకు నాయకత్వం వహిస్తున్న డెమోక్రాటిక్ వర్కర్సు కాంగ్రెస్ ప్రకటించింది.

అమెరికా షరతులకి లోబడి 4 ట్రాన్సిమిటర్లు స్వీకరణకు నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 22

అమెరికా పెట్టిన అవమానకరమయిన షరతులకు లోబడి నాల్గు సరిహద్దు జిల్లాలలో మధ్యరకం రేడియో ట్రాన్సిమీటర్లను త్వరలో ప్రభుత్వం నెలకొల్ప బోతున్నది.

పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ఒక్క మాటయినా ఈ ట్రాన్సిమీటర్ల ద్వారా ప్రసారం కారాదని అమెరికా పెట్టిన షరతులో ప్రధాన మయింది.

మరో రెండు మధ్యరకం ట్రాన్సిమీటర్లను సప్లయి చేయటానికి జపాన్ ప్రభుత్వంకూడా అంగీకరించింది.

సరిహద్దు ప్రాంతాలలో ట్రాన్సిమీటర్ల ఏర్పాటు అత్యవసరమని కేంద్ర రేడియో సమాచారశాఖ కొంతకాలం క్రిందట పార్లమెంటుకు చెప్పింది.

ఎక్కువ సంఖ్యలో ట్రాన్సిమీటర్లనుంచుకోవటానికి జపాన్‌అనుమతి వ్యక్తం చేసిన ఫలితంగా, అమెరికా రాయబారి కోరిన మీదట, ఆయన అయిష్టత తక్షణం అంగీకరించారని మంత్రివర్గానికి సన్నిహితులైన వారిద్వారాతెలుస్తోంది.

విశాలాంధ్ర

జీవన వ్యయ సూచితో కరువుభత్యం జోడింపు

ధరల పెరుగుదల నరికట్టడానికి వెంటనే ఒక శాసనం చేయాలనీ, జీవన వ్యయ సూచితో అధిక ధరలఎలవెన్సు జోడించాలనీ ఇంధాజోనన్ తదితర సమస్యలపై పరికొన్ని సూచనలలోనూ అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వచ్చేనెల 29 వ తేదీన ఢిల్లీలో జరుగనున్న ఇండియన్ లేబర్ కాన్ఫరెన్సు పరిశీలనకు కొన్ని ప్రతిపాదనలు చేసింది.

రూపాయి విలువ తగ్గింపు ఫలితంగా దేశంలో ఏర్పడిన అవ్యవస్థను తొలగించాలని. నిజంగా ప్రభుత్వం సంకల్పించితే ఇంత కంటే సమంజసమైన, ఆచరణీయమైన ప్రతిపాదనలువేరేమి ఉండవు.

ప్రజలపట్ల నిజమైన బాధ్యత గల్గిన ఏ ప్రభుత్వమైనా తాను తీసుకొనబోయే ఏ చర్య ఫలితాలైనా ఏ విధంగా ఉంటవో ముందే వూహించి తదనుగుణ్యమైన చర్యలనుతీసుకోవాలి. రూపాయి విలువ తగ్గింపువల్ల దేశంలో ఎటువంటి ఆర్థిక పరిణామాలు ఏర్పడతాయో అధికారంలో కూచున్న వారికి ఏమాత్రంతెలియదనివారు అనుకోలేరు. అట్టి పరిణామాలను ఎదుర్కొనడానికి ఈ ప్రభుత్వం ఏమి సన్నద్ధమైంది? విజ్ఞప్తులు, బుజ్జగింపులు చేస్తే బాధ్యత తీరిపోయినట్లా?

అందుచే, రూపాయి విలువ తగ్గించుతూ ప్రకటనచేసిన మరుక్షణంలోనే ధరలను పెంచడానికి ఏ మాత్రం వీలులేకుండా ప్రభుత్వం ఆర్డినెన్సును ప్రకటించి ఉండవలసింది. కాని ఇందిరాగాంధి ప్రభుత్వం ఆ మాత్రం ఇంగిత జ్ఞానం, ప్రజలపట్ల కనీస బాధ్యత ప్రదర్శించలేకపోయింది. ఫలితం ఏమిటో నేడు ప్రత్యక్షంగా దేశప్రజ లందరూ అనుభవిస్తున్నారు. అందుచే ఇప్పుడైనా కరువుభత్యం సమస్యపై ఎ. ఐ. టి. యు. సి. ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించాలి.

జీవనవ్యయం పెరుగుదల రసుగుణ్యంగా కరవు భత్యం పెంచాలన్న కోర్కె చిరకాలంగా దేశంలోని కార్మికవర్గమేగాక మధ్యతరగతి, ఉద్యోగులు ప్రభుత్వోద్యోగులు, స్థిరాదాయాలు కలవారందరూ కోరుతున్నారు కాని ఇంతవరకు ఏవో కొన్ని పరిశ్రమలలో తప్ప ప్రైవేటు, ప్రభుత్వ రంగాలలో ఉన్న అన్ని పరిశ్రమలకు, మధ్య తరగతి ఉద్యోగులందరికీ ఈ సూత్రాన్ని ప్రభుత్వం వర్తింపజేయలేదు.

దీనికి కారణం ఏమిటి? ఈ సూత్రాన్ని అమలుజేస్తే ధరలు ఏ మేరకు పెరుగుతవో ఆ మేరకు యజమానులు, ప్రభుత్వం కూడా అవశ్యం అధికధరల ఎలవెన్సులు పెంచవలసిన అవసరం ఏర్పడుతుంది లేదా ధరలు పెరగకుండా కఠిన చర్యలు తీసుకోవలసిన పరిస్థితి ప్రభుత్వానికి యజమానులకు కూడా ఏర్పడుతుంది. ఈ బాధ్యతను తనమీద వేసుకోడానికి, యజమానులమీద వేయడానికి ప్రభుత్వం సంసిద్ధంకాక ధరల పెరుగుదల దుష్ఫలితాలను దేశంలో పేద మధ్య తరగతివర్గాలే అనుభవించండని వారిమీదకు నెట్టి తన బాధ్యత ఏమీ లేనట్లు చేతులు ముడుచుకొని కూచుంటున్నది.

ప్రభుత్వం ఈ విషయంలో ప్రదర్శించుతున్న ముఖావ వైఖరి యజమానుల ప్రయోజనాలకు అనుగుణ్యమైనదీ. సామాన్య ప్రజల, శ్రామిక ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమైనదీ అన్న విషయం వేరుగా చెప్పనవసరంలేదు.

రూపాయి విలువ తగ్గింపువలన దేశంలో ధరలు విపరీతంగా పెరిగిపోతున్న ఈ సమయంలోనైనా, ఎ. ఐ. టి. యు. సి. ప్రతిపాదనలను ప్రభుత్వం అంగీకరించి జీవన వ్యయసూచి రసుగుణ్యంగా అధికధరల ఎలవెన్సులను పెంచే సూత్రాన్ని సర్వత్రా అమలు పరుస్తుందా?

కరువు నివారణకు జాతీయ పథకం

ఆంధ్ర, మద్రాసు, మహారాష్ట్ర, మైసూరులలో తూర్పు పడమటి కనుమలమధ్య సుమారు లక్ష చదరపు మైళ్ళ ప్రాంతంలో నిత్యం వ్యాప్తిచెందుతూ కరువు కాటకాలకు నిలయంగా ఉన్న ప్రాంతాలు ఒక గొలుసు కట్టుగా వ్యాపించి ఉన్నాయి. ఈ ప్రాంతాలన్నింటికి కలిపి రు 600 కోట్లు వ్యయం కాగల ఒక శాశ్వత కరువు నివారణ పథకాన్ని ఇటీవల ఈనాల్గు రాష్ట్రాలముఖ్యమంత్రులు తిరుపతిలో జరిపిన సమావేశంలో రూపొందించారు.

ఈ లక్ష చదరపు మైళ్ల దుర్భిక్ష ప్రాంతంలో ఒక భాగమే మన రాయలసీమ. పందల సంవత్సరాల పరాయి పరిపాలనలో వలెనే స్వతంత్రం వచ్చిన తరువాత కూడా రాయలసీమ నిత్యం ఎట్టి దుర్భర జీవితాలకు గురి అవుతున్నదో, ఈ సంవత్సరం అనుభవాన్నిబట్టే వ్యక్తమవుతున్నది.

మూడు ప్రణాళికలు గడిచినా ఇంతవరకు ఈ ప్రాంతాల కరవు నివారణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక శాశ్వత పథకాన్ని రూపొందించ లేకపోయిందీ అంటే ఈ సమస్యనట్లు ఎంత ఉదాసీన వైఖరి కొనసాగుతు వచ్చిందో వేరే చెప్పనవసరంలేదు.

ఇప్పుడు తిరుపతి సమావేశంలో ఇంతకు ఒక సమగ్ర పథకం రూపొందించడం ముదావహమే అయితే పథకాలు తయారైనంత మాత్రాన సంతోషించదగ్గ దేమీ ఉండదని 18 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అనుభవైకవేద్యమయిన విషయం.

అందుచే తిరుపతి సమావేశంలో రూపొందించిన కరువునివారణ పథకాన్ని అమలు జరపడానికి నిర్దిష్ట చర్యలు తీసుకోవాలి. ఈ సమావేశంలోనే సూచించినట్లు దీనిని జాతీయ పథకంగా నాల్గవ పంచవర్ష ప్రణాళికలో నిర్వహించడం సముచితం. ప్రణాళికా సంఘం, కేంద్రప్రభుత్వం ఇందుకు అమోదించుతాయనే ఆశిస్తున్నాం.

బర్మాలో బ్యాంకింగ్ వ్యాపారం ప్రభుత్వంచేనిర్వహణ

రంగూన్, జూన్ 20

బర్మాలోవున్న బ్యాంకింగ్ వ్యాపారం మొత్తాన్ని జూలై 1 నుండి 'పీపుల్స్‌బ్యాంక్' క్రింద నిర్వహించనున్నారని 'పర్మింగ్ పీపుల్స్‌డై' దినపత్రిక నేడు తెలిపింది.

కాంగ్రెసు విధానాలకు కమ్యూనిస్టుపార్టి ప్రత్యామ్నాయరాజకీయకార్యక్రమం

(4 వ పేజీ తరువాయి)

కరించడానికి ఇతోడికావలాలు ఏర్పడుతున్నాయి.

వివిధ వామపక్షం పక్షంగల అట్టడుగోడలను బద్దలు చేయడానికి అనువైన వాస్తవ పరిస్థితి ఇది. అనేక సమస్యలపై వివిధ రాష్ట్రాలలో వామపక్షాలన్నింటినీ సమైక్య కార్యాచరణంలోకి తీసుకురావలసిన పరిస్థితి సహాయకరంగా వుంది.

బీహార్, కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్ పశ్చిమ బెంగాల్‌లలో జరిగిన 'బంద్'లు బోనస్ కోసమూ, కనుపుభత్యం తగ్గింపునకు వ్యతిరేకంగాను జరిగిన బొంబాయి జౌళి కార్మికుల మహా సార్వత్రిక సమ్మె, ఉత్తరప్రదేశ్, గుజరాత్, పంజాబ్‌లు, మధ్యప్రదేశ్‌లలో వామపక్షాల ఐక్య కార్యాచరణ వృద్ధిచెందడం, పంజాబ్‌లో 2½ లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు జరిపిన ఒక రోజు సార్వత్రిక సమ్మె, ఉత్తరప్రదేశ్‌లో మహా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు సాగించిన అలాంటి పోరాటం - ఇవన్నీ కూడా మన దేశంలో ప్రజాతంత్ర ప్రత్యామ్నాయం కొత్త దశకు చేరినట్టు సూచిస్తున్నవి. కాంగ్రెసు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరోధించడానికి కనీవినీ ఎఱుగని స్థాయిలో ప్రత్యామ్నాయం పెల్లుబికింపచేయడంలో వామపక్షం మధ్య ఐక్యత కీలక పాత్రను నిర్వహిస్తున్నది. సరియైన పోరాట రూపాలు అవగాహన నినాదాలురూపొందించగలిగితే, ఈఉద్యమాలుకాంగ్రెసు సంస్థపైన, కాంగ్రెసు పెనుకగల ప్రజాసామాన్యంపైన, బలీయమైన ప్రభావాన్ని ప్రసరింపచేసే వచ్చిన బెంగాల్, కేరళ, మహారాష్ట్ర, తీహోయలలోవలె వారిని పోరాటంలో సమీకరించ గలుగుతున్నవి.

పశ్చిమ బెంగాల్‌లో సేన్ మంత్రిపర్వ ఆహార విధానానికి వ్యతిరేకంగాను, ఆహార పదార్థాలకోసమూ, కిరసనాయిల్ కోసమూ సాగిన 'బంద్' ఉద్యమం దాదాపు జాతీయ వెల్లువ స్వభావాన్ని సంతరింప చేసుకొన్నది. అనేక చోట్ల ఐక్య పోరాటంగూడా ఆ ఉద్యమంలో ప్రాముఖ్యం పొందాయి. జాతీయ ప్రజాస్వామిక సంఘటన సంఘాలు ఇవి దీనికంతకూ పంటిపని చెప్పవచ్చు. ఈ ఉద్యమాన్ని అణచడంకోసం చేపట్టిన దమననీతి ప్రజలలోని సమర శీలతనుగాని, ప్రభుత్వం పట్ల వారిలోగల క్రోధాన్ని ఉపశమనగాని, అణచలేక పోయింది. ఈ ఉద్యమంలో 80 మందిని కాల్చివేసారు. కర్ఫ్యూను అమలు జరపవానికి, శాంతి భద్రతలను కాపాడవానికి సైన్యాన్ని వీధులలోకి తెచ్చారు. ఇంతజేసినా ప్రజలలో పోరాటదీక్ష మొర్కవోలేదు.

పశ్చిమబెంగాల్ అనుభవం నిరూపిస్తున్న దేమిటి? వామపక్షాలన్నీ ఐక్యమై, ఆహార సమస్యపై నడిపిన అపూర్వమైన ప్రజోద్యమ ప్రభావంతో కాంగ్రెసులోని రాజకీయ విభజన కర చీరకు దారితీసింది.

వామపక్ష ఐక్యత: జాతీయ ప్రజాతంత్ర సంఘటన

వామపక్ష ఐక్యతను జాతీయ ప్రజాతంత్ర సంఘటన నిర్మాణానికి సుదృఢమైనదానిగా సంబంధాన్ని గత అనుభవాలు అనుభవం నిరూపిస్తున్నవి. ఆ రెండింటిని ఒక దానితో మరొకదానిని పోటీపెట్టడం పొరబాటు అవుతుంది.

వివిధరాష్ట్రాలలో మనపార్టీ తీసుకొన్న వైఖరులను, 'బంద్' ఉద్యమాల నిర్వహణలోను వామపక్ష ఐక్యత సాధనలోను, రాష్ట్ర స్థాయిలలోను, అఖిలభారత స్థాయిలోకూడా, మనపార్టీ నిర్వర్తించిన ప్రముఖ పాత్రను ప్రత్యేకంగా ఈ సందర్భంలో పక్కాణించాలి. ఈ వైఖరులు తీసుకొనడంద్వారా మనం దేశంలోని వాతావరణాన్ని మార్చడంలో, వామపక్ష, ప్రజాతంత్ర శక్తులలోని అనైక్యతను, బలహీనతలను తొలగించి, వాంఛనీయమైన నిర్మాణాత్మక ధోరణులు పెంపొందించడానికి తోడ్పడ్డాం.

అయితే, ఇంతవరకు సాధించబడిన ఐక్యత కేవలం ఆర్థిక సమస్యలకే పరిమితమై వున్నదని అంగీకరించాలి. కీలక రాజకీయ సమస్యలు. అనైక్యత, విభేదాలు, అలానే మిగిలిపోయాయి. వామపక్ష, ప్రజాతంత్ర శక్తులలో గల ఈ రాజకీయ బలహీనతను, అనైక్యతను సామ్రాజ్యవాదం, అధివద్ది నిరోధకశక్తులు పూర్తిగా వినియోగించుకొంటూ, తన దాడిని కొనసాగిస్తుగడగాగుతున్నాయి.

కనుక, విదేశీ సామ్రాజ్యవాదులు, దేశీయ అభివృద్ధి నిరోధక శక్తులురలిసి సాగిస్తున్న దానికి తలొగ్గుతున్న కాంగ్రెసు ప్రభుత్వం లొంగుబాటును ప్రతిఘటించే ఉమ్మడి రాజకీయ పోరాటంలో దేశంలోని సకల ప్రగతిశీల వామపక్షలను, ప్రజాసంస్థలను సమీకరించాలన్న రాజకీయ కర్తవ్యంపై కమ్యూనిస్టుపార్టీ తన దృష్టిని కేంద్రీకరించటం తక్షణ కర్తవ్య మవుతున్నది. కార్యాచరణలో ప్రజాతంత్ర ఐక్యతనుసాధించడం, మితవాదంపైపు దిగజారుతునునిరోధించడం, అమెరికనులకు అమ్ముడు పోవడాన్ని అరికట్టడం, వామపక్షంపైపు మొగ్గును సాధించడం అనే కేంద్ర రాజకీయ కర్తవ్య నిర్వహణను సమైక్య సమరశీల పద్ధతితో సాగించాలి.

దీనికోసం మన పార్టీ దేశ స్వాతంత్ర్య రక్షణను, ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడానికి, శ్రామిక జనుల ప్రయోజనాలను సంరక్షించడానికి దారితీసే కాంగ్రెస్ విధానాలన్నిటినీ ఆవరణయోగ్యమైన ప్రత్యామ్నాయమైన, ప్రజాతంత్ర వేదికను ప్రతిపాదించి ప్రచారం చేయడంలో పూనిక తీసుకోవాలి.

అలాంటి ప్రజాతంత్ర వేదికకు ఆర్థిక వ్యవస్థలో తక్షణం తీసుకురావలసిన సామ్రాజ్య వ్యతిరేక మైన,ఫ్యూడల్‌వ్యతిరేకమైన,గుత్త పెట్టుబడి వ్యతిరేకమైన సమూల మార్పులు ప్రాతిపదికగా వుండాలి, అందులో ఈ క్రింది అంశాలు వుండాలి,

ప్రత్యామ్నాయ రాజకీయ కార్యక్రమం

— జాతీయ సార్వభౌమాధికార రక్షణ జాతీయ ప్రయోజనాలకు భంగకరమైన విదేశీ సహాయాన్నంతటినీ తిరస్కరించుకుంటి.

— విదేశీ పెట్టుబడికి మెకానికీ వాటాలు మానేజిమెంట్ కంట్రోలు, హక్కులను కలుగజేసే మిలాఖత్ ఒప్పందాలన్నింటిని రద్దుచేయాలి.

— దేశీయ విదేశీ పెట్టుబడుల పరిమితి మిలాఖత్ ఒప్పందాలకు అవకాశం లేకుండా నిషేధించాలి.

— స్వయం సమృద్ధి సాధన ఉద్యమాన్ని తీవ్రతరం చేయడం ఎగుమతులను ప్రత్యామ్నాయాలను కనుగొనడం, విజ్ఞాన శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, చేతపులు, ఇంజినీయర్లు పూర్తి సహకారాన్ని సంపాదించడం: దేశీయ పరిశ్రమలలో భారతీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించేటట్టు చూడడం.

ఆహార పదార్థాల కోసం సి. ఎల్. 480 పై ఆధారపడడం తక్షణం విరమించి, తీవ్రమైన భూసంస్కరణలు అమలు జరిపి, లాభార్జన పరులైన స్వార్థపర వర్గాల విషకౌగిలి నుంచి రైతును విముక్తం చేయడం: వ్యవసాయోత్పత్తిఅభివృద్ధికి రైతులు అన్ని విధాల సహాయంచేయడం, ఆహారధాన్యాల గుత్తకొనుగోలుపథకాన్ని ప్రభుత్వంచేపట్టి రైతులకు గిట్టుబాటు అయిన ధరలను గ్యారంటీ చేయడం, లక్ష జనాభాకు పైబడిన పట్టణాలన్నిటిలోను పట్టణాల్లో రేషనింగ్‌ను ప్రవేశపెట్టడం, అలాగే గ్రామీణ ప్రాంతాలలోని అన్ని పట్టణాలలోని వ్యవసాయోత్పత్తులను, పేద రైతులకు, వ్యవసాయ యేతర వెనుకబడిన వర్గాలకు సహకారాలద్వారా రేషన్లు సరఫరా చేయడం, దొంగనిల్వదారులపైన లాభార్జన పడులపైన తీవ్ర చర్యలు తీసుకోవడం, దొంగనిల్వలను స్వాధీనం చేసుకోవడం.

— గుత్త పెట్టుబడి దారులను అణచడానికి, ముఖ్యంగా గుత్తపెట్టుబడుల చర్యాపథం నియంత్రణలో పేర్కొన్న 75 గుత్త పెట్టుబడిదారీ సంస్థలను బద్దలు చేయడానికి శక్తివంతమైన చర్యలు గైకొనడం, చిన్న, మధ్యతరగతి పారిశ్రామిక వర్గాలకు తగిన విధమైన సహాయం అందజేసి, వారికి రక్షణ కలుగజేయడం.

— బ్యాంకులను, బీమా పరిశ్రమను, ఎగుమతి - దిగుమతి వ్యాపారాన్ని జాతీయం చేయడం.

— లాభాలు, డివిడెండ్లు, రాయల్టీలు వంటివి విదేశాలకు తరలించడానికి వీలు లేకుండా తక్షణం నిషేధించడం. దేశం వెలుపలగల పెట్టుబడులను దేశానికి రప్పించడం: విదేశీ ద్రవ్య మార్పిడితో ముడిపడి వున్నవి రుణాల చెల్లింపు లన్నింటినైన స్వల్పకాలికమారుబోయేయట్లుచేయడం.

— పబ్లిక్ రంగాన్ని పెద్ద పెద్ద పారకం వస్తువుల పరిశ్రమలకు విస్తరింపచేయడం: అలాగే ధరదేశానికి, సోషలిస్టు దేశాలకు, ఆసియా, ఆఫ్రికా రాష్ట్రాలకు పరస్పర సమన్వయ పథకాల ద్వారాపరిశ్రమలను ఎగుమతి చేయడం.

—పబ్లిక్ రంగాన్ని ప్రజాతంత్ర మైన రీతిలో, ట్రేడ్ యూనియన్‌ల సహకారాన్ని పొందడానికి వీలైన ప్రస్తుత ఉత్పత్తి, ధరల నిర్ణయక విధానాలను సమూలంగా మార్చడం: ఈ విధంగా గుత్తపెట్టుబడిని అరికట్టడం, ప్రతిఘటించడంలో పబ్లిక్ రంగాన్ని శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగించడం.

—పెద్దపెద్ద పారిశ్రామిక సంస్థల నిర్వహణలో కార్మికులకు శక్తివంతమైన భాగస్వామ్యం కల్పించడం.

— మన విదేశీ వాణిజ్యాన్ని ప్రధానంగా సోషలిస్టు దేశాలకు, ఆసియా, ఆఫ్రికాదేశాలకు పెంచడం, అమెరికనులకు అమ్ముడుపోవడాన్ని అరికట్టడం, ఆర్థికపరమైన సహకారం పెంచడం ద్వారానూ మన జాతీయాభివృద్ధికి అవసరమైన వనరులను సేకరించడం, ఈ విధంగా దేశీయ వనరులను సేకరించడం వైపునే జాతీయాభివృద్ధి ప్రధానంగా ఆధారపడాలి.

—కార్మికవర్గం, రైతాంగం యొక్క మౌలిక కోర్కెల ప్రధానాశ అమలు.

—అత్యవసర పరిస్థితి తొలగిపోయినట్టు ప్రకటించి, దేశరక్షణచట్టాన్నిరద్దుచేయడం.

—ప్రజాతంత్ర ప్రజోద్యమాలను అణచడంకోసం, నైతిక బలగాలను నిలిపించే అధికారాలు ప్రభుత్వం చేతిలో నుంచి తొలగించడం.

—మన సాంస్కృతిక, విద్యారంగంలో విదేశీ దాడులు కూడదు. ఇంటర్ - అమెరికన్ కౌన్సిలన్‌ను రద్దుచేయడం.

—తాష్కెంట్ ఒప్పందాన్ని పూర్తిగా అమలు జరపడం. భారత-చైనా సరిహద్దు సంఘర్షణను శాంతియుతంగా పరిష్కరించడానికి అన్నిమార్గాలను శోధించడం. నిర్మాణ్ణ సంధి ముగుస్తుకోవడానికి ప్రయత్నించడం;

—'కమ్యూనిజాన్ని నిరోధించడం' అనే పేరుతో సామ్రాజ్యవాదులు సన్నిన పథకాలన్నింటిని తిరస్కరించడం; శాంతి, అహింస, క్రియాశీల సామ్రాజ్యవ్యతిరేక, అలీన వ్యతిరేక ప్రాతిపదికపై సుస్థిరమైన వైదేశిక నీతిని అనుసరించడం;

పార్టీ కేంద్ర రాజకీయ కర్తవ్యం

అమెరికన్ సామ్రాజ్యవాదుల బెదరింపులకు, గుత్త పెట్టుబడి దారుల ఒత్తిడికి వ్యతిరేకంగాను, వాటికి క్రమంగా లొంగిపోతున్న కాంగ్రెసు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగాను ఉద్యమాన్ని రాజకీయ పోరాట స్థాయికి తీసుకొనిపోవాలన్నది వచ్చే దశలో పార్టీ కేంద్ర రాజకీయ కర్తవ్యంగా వుంటుంది.

దీని దృష్టిలో వుంచుకొని, కాంగ్రెసు ప్రభుత్వ విధానాలలో ఇప్పుడు వస్తున్న ప్రధానకర మార్పులను, ప్లానింగ్, అభివృద్ధి కార్యక్రమాలు ఈ నాడు సంక్షోభంలోపడడానికి దారితీసిన మూలకారణాలను బహిర్గత పరచడం పార్టీ ప్రజలలో ప్రచారం చెయ్యాలి. ప్రస్తుత కాంగ్రెసు విధానాలకు ప్రత్యామ్నాయమైన, ఆచరణ యుక్తమైన ప్రజాతంత్ర వేదికను - ఆర్థిక వ్యవస్థలో సమూలమైన మార్పుల కోసం అనే ప్రాతిపదికపై - రూపొందించి, పార్టీ దేశవ్యాప్తంగా జాతీయ రాజకీయ అందోళనోద్యమాన్ని తక్షణం ప్రారంభించాలి అలాంటి వేదికకోసం సాగే పోరాటానికి అనుగుణంగా దేశంలోని ప్రజాతంత్ర, వామపక్ష ప్రజాభిప్రాయాన్ని పదలాలి, పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇదే ప్రధానాంశం కావాలి.

కాంగ్రెసు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిపాదనగా ఇలాంటి సృష్టమైన వైఖరిని అవలంబించడంతో పాటు, ప్రజా పోరాటాలను గట్టి నాయకత్వాన్ని సమర్థవంతం ద్వారా, ఈ కాంగ్రెస్ ప్రస్తుత విధానాలను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ సంస్థలో గల వ్యక్తులను, శక్తులను మరింత బలం చేకూర్చవచ్చు.

ఈనాడు మన దేశంలో ఏర్పడిన పరిస్థితిలో, పార్టీ రాజకీయ పోర్యం కలుగజేసుకొనడం తక్షణావసరమైంది. అమెరికన్ సామ్రాజ్యవాదులు, దేశీయ గుత్త పెట్టుబడి దారుల దాడులనుంచి మన జాతీయ సార్వభౌమాధికారాన్ని రక్షించడం, మన రాజకీయ, ఆర్థిక జీవన రంగంలో వ్యవస్థాత్మకమైన సంస్కరణలకోసం పోరాటం అనేకేంద్రరాజకీయ సమస్యలుంచి చేపట్టేసి, ఏకీకృతమైనసమస్యను,విపరీత జాతీయ రక్షణసమస్యతోసహా మన ప్రజలను ఎదుర్కొంటున్న ఏ ఒక్క ప్రజా సమస్యను పరిష్కరించ జాలం. అంచేతనేవచ్చే దశలో పార్టీ అఖిలభారత స్థాయిలోను ప్రతి రాష్ట్రంలోనూ తన కార్యక్రమాలన్నింటిని తాను నడిపే ప్రజా పోరాటాలన్నింటినీ ఈ కేంద్ర రాజకీయ సమస్యతో జోడించ వలసి వుంటుంది. ఈ కేంద్ర రాజకీయ సమస్యపైన అన్నివిధాల సాధ్యమైనంతలో ఎక్కువ ప్రజాతంత్ర ఐక్యతను సాధించడానికి కాంగ్రెసులోని ప్రగతిశీలురతోను వామపక్షలతోను, అన్ని ప్రజాతంత్ర పక్షాలు, ప్రజాసంస్థలతోను, వ్యక్తులతోను, ఈ సమస్యపై కలిసి పనిచేయడానికి నిర్దిష్టమైన వారంపరతోను పార్టీ సంబంధాలు పెట్టుకొని శతవా ప్రయత్నించాలి. రూపాయి విలువ తగ్గింపు, జాతీయ సార్వభౌమాధికార రక్షణ వంటి తక్షణ సమస్యలను చర్చించడానికి విశాల ప్రాతిపదికపైన సమావేశాలు, గోష్ఠులు ఏర్పాటుచేయాలి.

మన పార్టీ ఒకే సమయంలో రెండు కర్తవ్యాలను చేపట్టింది. నిర్మాణం,పరిగణిచేవే. వామపక్ష ప్రజాతంత్ర శక్తుల మధ్య ఐక్యతను పెంపొందించడం ద్వారానూ పనిచేయడం ద్వారానూ, పెద్ద పెద్ద పారిశ్రామిక సంస్థల నిర్వహణలో కార్మికులకు శక్తివంతమైన భాగస్వామ్యం కల్పించడం.

— మన విదేశీ వాణిజ్యాన్ని ప్రధానంగా సోషలిస్టు దేశాలకు, ఆసియా, ఆఫ్రికాదేశాలకు పెంచడం, అమెరికనులకు అమ్ముడుపోవడాన్ని అరికట్టడం ద్వారానూ, స్వయం సమృద్ధి సాధనకు అవసరమైన వనరులను సేకరించడం, ఈ విధంగా దేశీయ వనరులను సేకరించడం వైపునే జాతీయాభివృద్ధి ప్రధానంగా ఆధారపడాలి.

—కార్మికవర్గం, రైతాంగం యొక్క మౌలిక కోర్కెల ప్రధానాశ అమలు.

—అత్యవసర పరిస్థితి తొలగిపోయినట్టు ప్రకటించి, దేశరక్షణచట్టాన్నిరద్దుచేయడం.

—ప్రజాతంత్ర ప్రజోద్యమాలను అణచడంకోసం, నైతిక బలగాలను నిలిపించే అధికారాలు ప్రభుత్వం చేతిలో నుంచి తొలగించడం.

—మన సాంస్కృతిక, విద్యారంగంలో విదేశీ దాడులు కూడదు. ఇంటర్ - అమెరికన్ కౌన్సిలన్‌ను రద్దుచేయడం.

—తాష్కెంట్ ఒప్పందాన్ని పూర్తిగా అమలు జరపడం. భారత-చైనా సరిహద్దు సంఘర్షణను శాంతియుతంగా పరిష్కరించడానికి అన్నిమార్గాలను శోధించడం. నిర్మాణ్ణ సంధి ముగుస్తుకోవడానికి ప్రయత్నించడం;

—'కమ్యూనిజాన్ని నిరోధించడం' అనే పేరుతో సామ్రాజ్యవాదులు సన్నిన పథకాలన్నింటిని తిరస్కరించడం; శాంతి, అహింస, క్రియాశీల సామ్రాజ్యవ్యతిరేక, అలీన వ్యతిరేక ప్రాతిపదికపై సుస్థిరమైన వైదేశిక నీతిని అనుసరించడం;

పార్టీ అన్ని స్థాయిలలోను పెనువెంటనే ఈ తీర్మాన ప్రాతిపదికపై తీవ్రమైన రాజకీయ అందోళనోద్యమాన్ని అన్ని రూపాలలోను ప్రారంభిస్తుంది.

ప్రజాసమీకరణకు కార్యరంగంలో దిగండి

రూపాయి విలువ తగ్గింపు దుష్ఫలితాలకు వ్యతిరేకంగా మన దేశ ప్రజలను ఇంతవరకున్నంతా కనీవినీ ఎఱుగనంతటి విస్తృత స్థాయిలో జరిగే ఉమ్మడి పోరాటాలలో సమీకరించి సమైక్య పర్యవసానం సాధ్యం. ఈదుష్ఫలితాలకు వ్యతిరేకంగా ప్రజలందరిని సమీకరించడం, సంఘటిత మొనర్చడం సాధ్యం. దీనిని సాధించాలి. ప్రజల జీవన ప్రమాణాలపై జరిగే దాడులను, జాతీయ ప్రయోజనాలపై జరిగే దాడులన్నింటిని తిప్పికొట్టడంలో ప్రజలందరినీ సమీకరించవచ్చు. సమీకరించాలి. రూపాయి విలువ తగ్గింపు కారణంగా ఉత్పన్నమయ్యే నిర్దిష్ట సమస్యలపై అలాంటి విస్తృత ఐక్యకార్యాచరణలను నిర్మించడం అత్యంత అవసరం.

ఈ ఐక్య కార్యాచరణలో ప్రజలలోని అన్నివర్గాలను, రూపాయి విలువ తగ్గింపువల్ల దెబ్బతిన్న చిన్న, మధ్యరకం పారిశ్రామిక పేత్తలు, వాణిజ్యవేత్తలతోసహా అందరిని సమీకరించాలి.

వామపక్ష ఐక్యత ఒక్కటే సరిపోదు

అయితే ఈ సందర్భంలో ఒక విషయం స్పష్టంగా గుర్తుంచాలి. ఈ ఉద్యమాన్ని విస్తృతపర్చి, అప్రతిహతంగా మార్చాలంటే వామపక్ష శక్తుల ఐక్యత సుఖ్యమైనదైనప్పటికీ అదొక్కటే సరిపోదు. రూపాయి విలువ తగ్గించినందుకు మండిపడుతున్న ప్రజలు, ఆందోళన చెందుతున్న ప్రజలు కాంగ్రెసును బలపర్చేవారిలోను, ఇతరపార్టీల పెనుకకూడా చాలామంది వున్నారు. కనుక రూపాయి విలువ తగ్గింపు దుష్ఫలితాలకు వ్యతిరేకంగాను, ప్రజాజీవితానికి, జాతికి హాని తెచ్చి పెడుతున్న ప్రభుత్వ ఇతర చర్యలకు వ్యతిరేకంగాను జరిపే ఉమ్మడి పోరాటాలలో పాల్గొనవలసిందిగా అలాంటి ప్రజలనుకూడా మనం అహ్వానించాలి. కాంగ్రెసు లోపల, కాంగ్రెసు వెలుపలగల ప్రజాతంత్ర శక్తులను మధ్య వున్న అడ్డుగోడలను బద్దలు చేయడానికి ఇప్పుడు అపార అవకాశాలు ఏర్పడుతున్నాయి.

రూపాయి విలువ తగ్గింపు అన్నది ఏదో స్వయాధికారంగా జరిగినదిమాత్రం కాదు, సామ్రాజ్యవాదులు, మన దేశంలోని గుత్త పెట్టుబడిదారులు కలిసి ప్రారంభించిన దాడిలో ఈ జాతీయ వ్యతిరేక చర్య ఒక అంతర్భాగం, ప్రస్తుత కాంగ్రెసుప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను, జాతీయ ప్రయోజనాలను ధారుణంగా భంగపర్చుతూ, సామ్రాజ్యవాదులు, దేశీయ గుత్త పెట్టుబడిదారులు ప్రారంభించిన ఈ దాడికి క్రమేణా దాసోహమంటున్నది. మన ప్రజల ప్రయోజనాలను రక్షించడానికి మన ఆర్థిక రాజకీయ జీవితానికి సంబంధించిన అన్ని రంగాలలోను ఐక్య ప్రజా కార్యాచరణలు అవసరమవుతున్నవి. ఇందులో పేర్కొన్న నిర్దిష్ట కోర్కెల ప్రాతిపదికపై వేదికను రూపొందించి అలాంటి కార్యాచరణలను అభివృద్ధి చేయాలి.

తుదినిర్ణయం ప్రజలదే

రూపాయి విలువ తగ్గింపు జరిగిపోయింది కనుక ఇక మనం చేయ గల్గిందేమీ లేదను కోవక్కరలేదు. ఈ విషయంలో తుది నిర్ణయం ప్రజలదే. ప్రజలు దానిని తిప్పికొట్టవచ్చు. ప్రజలంతా ఐక్యమై ఆత్మ విశ్వాసంతో ఐక్య కార్యాచరణలకు ఉపక్రమిస్తే కాంగ్రెసు ప్రభుత్వం చేపట్టిన తన ప్రమాదకర మార్గాన్ని నిరోధించవచ్చు. ఈ తీర్మానంలో వివరించిన వేదిక ప్రజా సమీకరణకు పక్కాని రంగస్థలం.

ప్రస్తుత పరిస్థితులలో భారత్ బంద్ భావానికి ఇంతకు మునుపు కంటే మరింత పరిపుష్టత చేకూరింది. "భారత్ బంద్" రూపంలో అఖిల భారత ప్రజాకార్యాచరణకు జరిగే సుసంఘటితమైన కార్మిక వర్గ శక్తియుక్తులన్నింటిని, దేశంలో యావత్తు ప్రజాతంత్ర ఉద్యమ శక్తియుక్తులన్నింటినీ సమీకరిద్దాం. మన జాతికి, మన భవిష్యత్తుకు తీవ్రావాహం కల్గించేదారుణమైన దొంగ దెబ్బ తీసిన శక్తులకు మన ప్రజలు యివ్వవలసిన జవాబు 'భారత్‌బంద్' మాత్రమే.

రైల్వే భద్రతపై ఉన్నతాధికార్ల మహాసభ

న్యూఢిల్లీ జూన్ 21

పెద్ద ఎత్తున ప్రయాణీకుల మరణానికి దారితీసిన రైల్వే ప్రమాదాల పట్ల ప్రజలలో పెల్లుబుకుతున్న ఆగ్రహావేశాలను తాను పూర్తిగా అర్థం చేసుకున్నానని, రైల్వే భద్రతా వ్యవహారాల అధికార్ల సమావేశంలో ప్రసంగిస్తూ రైల్వేమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ అన్నారు.

ప్రమాదాల నివారణగురించి చర్చించడానికి రైల్వే భద్రతా ఉద్యోగుల సమావేశాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఈ సమావేశం రెండురోజులపాటు జరుగుతుంది.

అస్సోమవద్ద, బొంబాయిలో ఇటీవల జరిగిన రెండు ఘోర ప్రమాదాల

విదేశీ సామ్రాజ్యవాదుల-భారత గుత్తపెట్టుబడిదారుల దాడికి

కాంగ్రెస్ ప్రభుత్వ లొంగుబాటుకు వ్యతిరేకంగా సమైక్య రాజకీయ సమరం

అభివృద్ధికర వామపక్ష, ప్రజాతంత్ర శక్తులన్నింటికి భారత కమ్యూనిస్టుపార్టీ శంఖారావం

హైద్రాబాద్‌లో జూన్ 9-15 తేదీలలో జరిగిన జాతీయసమితి సమావేశ ఆమోదించిన తీర్మాన పూర్తిపాఠం

విదేశీ సామ్రాజ్యవాదుల, భారత గుత్తపెట్టుబడిదారుల దాడికి వ్యతిరేకంగాను ఈ దాడికి లోనై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రదర్శించుతున్న లొంగుబాటు వైఖరికి వ్యతిరేకంగాను సమైక్య రాజకీయ పోరాటం సాగించడమే నేటి ప్రధాన రాజకీయ కర్తవ్యమనీ, దేశంలోని అన్ని అభివృద్ధికర వామపక్ష శక్తులను, అన్ని ప్రజాస్వామిక పక్షాలను, ప్రజాసంస్థలను ఈ రాజకీయ సమరంలో సమీకరించాలనీ భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి పిలుపు యిచ్చింది.

మితవాదం వైపు దిగజారి పోకుండా, అమెరికాకు లొంగిపోకుండా చేయడమే నేటి కేంద్ర రాజకీయ కర్తవ్యమనీ, తీవ్రమైన పోరాటాలద్వారా దేశాన్ని వామపక్షంవైపు మరల్చడమే తక్షణ కర్తవ్యమనీ ఈ తీర్మానంలో కమ్యూనిస్టుపార్టీ తెలియ జేసింది.

హైద్రాబాద్‌లో 1966 జూన్ 9 - 15 వ తేదీల్లో జరిగిన భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆమోదించబడిన రాజకీయతీర్మానం పూర్తి పాఠం ఈ విధంగా ఉంది.

హైద్రాబాద్‌లో జరిగిన భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం ఆమోదించబడిన రాజకీయ తీర్మానం పూర్తి పాఠం ఈ విధంగా ఉంది.

విదేశీ సామ్రాజ్యవాదం, ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్యవాదం తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకోవడాన్నిబట్టి, వార్షికి 7 వ మహాసభ ఆమోదించిన కార్యక్రమం ఎంత సబబు అయినదో తిరుగు లేని విధంగా రుజువు అయింది. ఆ కార్యక్రమంనిర్దేశించిన కేంద్రరాజకీయక లక్ష్యాలు ఎంత అత్యంత ప్రాముఖ్యం కల్గినవోకూడా ఇప్పుడు మరింత స్పష్టమవుతున్నది. భారత రాజకీయరంగంలోని పరిస్థితిని సమగ్రంగా అంచనావేయాలి అంటే, అందుకు మొత్తం పరిస్థితిని, జాతీయ అంతర్జాతీయ పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలించి, మన తక్షణ కర్తవ్యాలను రూపొందించుకోవాలి.

సామ్రాజ్యవాదం, ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్యవాద వర్గాలు తమ దురాక్రమణ దర్యాలనుత్వరితగతిన చేసినప్పుడు వర్తమాన అంతర్జాతీయ పరిస్థితిలో మనకు కొట్టవచ్చినట్టుకన్పిస్తున్న అంశం.వియత్నామ్‌లోపాశవికయుద్ధాన్ని తీవ్రతరం చేయడం, లావోస్, కాంబోడియాలకు యుద్ధాన్ని విస్తరింప చేయడం. డ్యూబాపై కవ్వింపు చర్యలను అధికంచేయడం. డొమినికన్ రిపబ్లిక్‌లో ప్రత్యక్షసైనిక జోక్యానికి పాల్పడడం. సామ్రాజ్య వ్యతిరేక విధానాలను అనుసరించ దలచిన దేశాలలోని ప్రభుత్వాలను కూలద్రోయడం వాటిని మితవాదంవైపు మొగ్గేటట్టు చేయడం (ఘనా, ఇండోనేషియా వంటివి) దక్షిణాఫ్రికాలోని జాత్యహంకార శక్తులకు పోర్చుగల్‌లోని ఫాసిస్టు ప్రభుత్వానికి ప్రత్యక్ష ప్రోత్సాహం కల్పించడం, బాన్ భాగస్వామిక అణ్వస్త్రాలు అందజేసే ప్రాతిపదికన, అమెరికాకు, బాన్ కక్షసాధనల మధ్యన పెరిగిన సైనిక గూడుపుఠాణీ, కమ్యూనిజాన్ని నిరోధించడం పేరుతో దక్షిణ ఆసియాలోను, ఆగ్నేయాసియాలోను కొత్తసైనిక కూటాలను, సైనిక స్థావరాలను ఏర్పాటు చేయాలనే ప్రయత్నం; (అమెరికా ప్రోద్బలంపై ఏర్పడుతున్న కమ్యూనిస్టేతర ఆసియా రాజ్యాల కూటమి. ఆ కూటమిలో జపాన్, భారత దేశానికి కీలక పాత్ర కల్పించబడివుంది) హిందూమహా సముద్రంలో అనేక సైనిక స్థావరాలను నెలకొల్పడం. సౌదీ అరేబియా, ఇరాన్, పాకిస్తాన్ దేశాలను పునాదిగా చేసుకొని, 'సెంటో' కూటమిని ఇస్లామిక్ కూటమిగా మార్చి, అరబ్ వసంతమాసియాలోని ప్రగతిశీల శక్తులకు వెన్నుపోటు పొ వాలని జూస్తూండడం- ఇత్యాది ప్రయత్నాలన్నీ అమెరికన్ సామ్రాజ్యవాదం తన దురాక్రమణ చర్యలను తీవ్రతరంచేసిన దనడానికి ప్రత్యక్ష నిదర్శనలు. ఈ చర్యల ఫలితంగా అంతర్జాతీయ పరిస్థితి మరింత ఉద్రిక్తరూపం దాల్చు తున్నది

సామ్రాజ్యవాదం తన రాజకీయ దాడితోపాటు ఆర్థికదాడిని కూడా ప్రారంభించింది. "ప్రభుత్వస్థాయి"లో ఆర్థిక సహాయానికి అని స్వస్తి చెబుతున్నది. అమెరికన్ ప్రయోజన పెట్టుబడులు విచ్చలవిడిగా బోడీ చేయడానికి అనువైన వాతావరణం అని ఎంచుకొని, పరుష షరతులను విధిస్తున్నది. ఈ ఆర్థిక దాడికి అమెరికా ప్రభుత్వం తన పూర్తి ప్రోత్సాహాన్ని అందజేయడం సహజమవుతున్నది.

సంక్షోభం తీవ్రతరం కావడం, చిక్కులు ఇతోధికం కావడంతోపాటు, తమ విధానాలు అపఖ్యాతిపాలుకావడం అమెరికన్ సామ్రాజ్యవాదం గమనిస్తున్నది. అందుచేత అది దోపిడీకి కొత్తమార్గాలకొరకు నానాతంటాలు పడుతున్నది. ప్రపంచంలో అనేక దేశాలపై తన ఆధిపత్యాన్ని అధికం చేస్తున్నది. ఈ విషయంలో అమెరికా తన దృష్టిని ప్రధానంగా భారతదేశంపైలగ్నం చేస్తున్నది. ఆసియాలో చైనా తరువాత భారతదేశమే పెద్దది. ప్రపంచ ఆర్థిక విధానంలోను, రాజకీయాలలోను భారతదేశం ప్రముఖస్థానం అలంకరిస్తుంది. ఇటీవలే "అమాల్యాసమాచారం", అందుకే, అమెరికన్ సామ్రాజ్యవాదం తన దృష్టిని ప్రత్యేకంగా భారతదేశంపై లగ్నం చేస్తున్నది. ఇంతకు పూర్వం తాను నిర్మించిన పైనిక కూటాలు ఇంతమేరకు కుప్పకూలి పోతుండడంతోను, ప్రపంచంలో దోడీ అవకాశాలు సన్నగిల్లుతూ ఉండడంతోను అధికంగ దృష్టి భారతదేశంపైకేంద్రీకరిస్తున్నది.

భారతదేశంపై అమెరికా ద్విముఖమైన దాడి

అమెరికన్ సామ్రాజ్యవాదం నేడు భారతదేశంపై ద్విముఖమైన దాడిని ఇటు రాజకీయంగాను అటు ఆర్థికంగాను తీవ్రతరం చేస్తున్నది.

కాంగ్రెసు నాయకత్వం అనుసరించిన పెట్టుబడిదారీ విధానాల పర్యవసానంగా మన దేశానికి ఇప్పుడు దాపురించినప్రత్యేక ఆర్థిక వృద్ధులకు సంబంధించిన సంక్షోభాన్ని, ముఖ్యంగా ఆహార సంక్షోభాన్ని అమెరికన్ సామ్రాజ్యవాదం తమ దాడికి కొనసాగించడంలో పూర్తిగా ఉపయోగించు కుంటున్నారు. ఈదాడిని సాగించడంలో వారు, గత పదేళ్ళలోను మన దేశంలో పెరిగిన గుత్త పెట్టుబడి దారీ సంస్థలను, ఇతర అభివృద్ధి నిరోధక శక్తులను వాటితోపాటు ఇప్పటి ప్రభుత్వంలోని బలహీనతలను సాధనాలుగా వాడుకొంటున్నారు. భారత - పాకిస్తాన్ దేశాల మధ్యగల తగవును భారత - చైనా దేశాల మధ్యగల సరిహద్దు వివాదాన్ని వారు తమ దాడిని సాగించడంలో రాజకీయ అస్త్రంగా ప్రయోగించుకొంటున్నారు.

అమెరికన్ సామ్రాజ్యవాదం తక్షణ రాజకీయ లక్ష్యం

మన దేశంలో అభివృద్ధి నిరోధకమైన రాజకీయ ధోరణులను పెంపొందించి, మన అలీన విధానాన్ని దెబ్బతీసి, ప్రపంచంలో సామ్రాజ్య వ్యతిరేక శక్తిగా మనం నిర్వర్తించే పాత్రను ఎగిరగొట్టడం అమెరికన్ సామ్రాజ్యవాదుల తక్షణ రాజకీయ లక్ష్యం. "చైనా విస్తరణ వాదం" నుంచి భారతదేశాన్ని తాము రక్షిస్తామనే మిషతో తమ కార్యాన్ని నెరవేర్చుకో జూస్తున్నారు. భారత-పాక్ సంఘర్షణ సమయంలోనే ఒక విషయం స్పష్టమయింది. వియత్నామ్‌లో తాము పాందుతున్నపరాజయంనుంచిప్రపంచప్రజల దృష్టిని మళ్ళించడానికి, తాము యిచ్చే సైనిక, ఆర్థిక సహాయానికి ప్రతిఫలంగా భారతదేశం వియత్నాంలో తమ దురాక్రమణను బలపర్చేటట్టు చేయడానికి అమెరికన్ సామ్రాజ్యవాదులు ఆ సంఘర్షణను ఒక సాధనంగా వినియోగించారు.

భారతప్రభుత్వం అనుసరిస్తున్న శాంతి, అలీన, చలన వ్యతిరేక విధానం, ఉనికి లాటు, రాజీ రోరణులతో కూడి దైన నప్పటికీ, భారత స్వాతంత్ర్యాన్ని బలపర్చడానికి ప్రపంచంలో భారత దేశ ప్రతిష్ఠను పెంచడానికి, ఆ విధానం కోట్టుడింది. అయితే, ఇప్పటి ప్రభుత్వం ఆంగ్లో అమెరికన్ బెదిరింపులకు లొంగిపోయి, ఈ విధానాలను మరింత దుర్బల పర్చడానికి, దెబ్బతీయడానికి, ముఖ్యంగా ఈ విధానంలోని సామ్రాజ్యవాద వ్యతిరేక అంశాన్ని హరింపచేయడానికి దారితీసే దారుణమైన రాయితీల కలుగజేయడం ప్రారంభించింది.

సంవత్సరం క్రితం కాన్పు హయాంలో, భారత ప్రభుత్వం ఉత్తర వియత్నామ్‌పై అమెరికా విమానాలను నిరసించి, వాటిని "నిలుపు" చేయాలని కోరింది. కాని, ప్రస్తుత ప్రధాన మంత్రి అమెరికా ఆర్థిక, ఇది మరొక తెలుగులేని నిదర్శనం.

తాష్కెంట్ ప్రకటన: దాని రాజకీయ ప్రాధాన్యం

సోవియట్ యూనియన్ చొరవతో సాధ్యమైనదిగా, తాష్కెంటు ప్రకటన భారత పాకిస్తాన్ చరిత్రలోనే ఒక ముఖ్యమైన మలుపు. అది ఒక కొత్త మార్గాన్ని చూపిస్తున్నది, సామ్రాజ్యవాదులకోసంకాకుండా లేకుండా భారత - పాకిస్తాన్ ప్రజలు ఉభయులు అనుసరించదగిన ప్రజాస్వామికరమైన రీతిలో భారత - పాకిస్తాన్ సమస్యలను పరిష్కరించుకొని, ఉభయ దేశాల మధ్య మిత్రత్వ, శాంతసంబంధాలను నెలకొల్పుకొనే మార్గాన్ని అది చూపిస్తున్నది.

ఒకవైపున అమెరికన్, బ్రిటిషు సామ్రాజ్యవాదం అనుసరిస్తున్న విధానాలవల్లను, మరొకవైపున చైనా ప్రభుత్వం అవలంబిస్తున్న విధానంవల్లను తాష్కెంట్ ప్రకటనను పూర్తిగా అమలుజరపడంలో తీవ్రమైన చిక్కులు ఇప్పుడు ఏర్పడుతున్నాయి.

ఆంగ్లో - అమెరికన్ సామ్రాజ్యవాదులు దక్షిణ ఆసియా, ఆగ్నేయాసియా తమ దురాక్రమణ ప్రణాళికలు అనువైన రీతిలో భారత్ - పాక్ సంబంధాలను పరిష్కరించడంలో తాము కోల్పోయిన చొరవను తిరిగి సంపాదించుకోవడానికి చూస్తున్నారు. ఈ దృష్టితోనే వారు సైనిక ఆర్థిక సహాయం అకూడా పెంచుతూ" పాకిస్తాన్‌లోని అభివృద్ధినిరోధకవర్గాలను తాష్కెంట్ ప్రకటనను వ్యతిరేకంగా రెచ్చగొడుతున్నారు. పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఇటీవల వాషింగ్టన్ సందర్శించినప్పుడు జాన్సన్‌తో జరిపిన చర్చల సందర్భంలో, ఇందులో ప్రాథమిక చర్యలు కొనసాగించినవి.

మరొకవైపు నుంచి చైనా తాష్కెంట్ ప్రకటనను దెబ్బతీయజూస్తున్నది. భారత, పాకిస్తాన్‌ల విషయంలో చైనా అనుసరిస్తున్న విధానాలు, తాష్కెంట్ ఒప్పందాన్ని అది ఖండించడం, భారతదేశంపై తిరిగి సంఘర్షణకు పాకిస్తాన్‌కు అది ప్రోత్సాహం ఇందుకోసం పాకిస్తాన్‌కు సైనిక సహాయం చేస్తానని అది ముందుకు రావడం, పాకిస్తాన్‌పై భారతదేశమే దురాక్రమణ జరిపించేటట్లు అది బాహాటంగా సాగిస్తున్న ప్రచారం, తిరిగి భారతదేశం దురాక్రమణకు ఉత్సాహమిస్తే తాను తప్పక పాకిస్తాన్‌కు అండగా నిలుస్తానని అది ప్రకటించడం— ఇవన్నీ అమెరికన్ సామ్రాజ్యవాదులను ఉసరిస్తున్నవి. భారత ఉపఖండం విషయంలో సామ్రాజ్యవాదుల దురాక్రమణ విధానాలకు చైనా విధానాలు పరోక్షంగా తోడ్పడుతున్నవి - భారతదేశంలోని ఏ శక్తులైతే చైనాతో ఒప్పందం కుదుర్చుకోవడం వలికి రావటంలేదో భారత దేశాన్ని అమెరికా కౌగిలిలోకి నెట్టదూస్తున్నవో, ఆ శక్తులను బలపర్చడానికే చైనా విధానాలు తోడ్పడుతున్నవి. భారతదేశం చైనా, పాకిస్తాన్‌లతో ఒప్పందం కుదుర్చుకోవలని కోరే శక్తులను దెబ్బతీయడానికే చైనా విధానాలు తోడ్పడుతున్నాయి. "పాకిస్తాన్‌ను అంతచేద్దాం" అంటూ మన సమీప, అర్. ఎస్. ఎస్. ప్రారంభించిన రెచ్చగొట్టే ప్రచారం ఈ సందర్భంలో ప్రత్యేకంగా గుర్తుంచుకోవాలి.

చైనా అణ్వాస్త్ర పరీక్షలు: వాటి దుష్ప్రభావం

చైనా వరే వరే జరుపుతున్న అణ్వాస్త్ర పరీక్షలను సాగనా చేసుకొని, భారతదేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులు ప్రజాభిప్రాయాన్ని పెడమార్గం పట్టించజూస్తున్నారు. భారతదేశంకూడా అణ్వాస్త్రాల ఉత్పత్తికి ఉపక్రమించాలన్న కోర్కెను పెంచుతు ప్రజాభిప్రాయాన్ని సమీకరించ ప్రయత్నిస్తున్నారు. నిజంగా ఈ ప్రచారమే నెగ, ఈ విధానమే భారతదేశంచేపడితే, ఇది అణ్వాస్త్రాల విస్తరణకు దారితీయడమేగాక, అసలే అస్తవ్యస్తంగా వున్న భారత ఆర్థిక వ్యవస్థ దుష్పరిణామాలకు తప్పదు. ఇప్పటికే సాలీన రు 1000 కోట్లు సైనిక వ్యయభారాన్ని భారతదేశం భరించలేక పోతున్నది. కనుక "భారతీయ అణ్వస్త్రం" అనే నినాదంలో గర్భితమైవున్న ప్రమాదాలను బహిర్గతంచేసి, ఎదుర్కొవాలి. అణ్వస్త్ర పోటీలో చేరరాదన్న ప్రస్తుత విధానాన్ని ప్రభుత్వం ఇక ముందుకూడా కొనసాగించాలని కోరుకూ అనేకమంది ప్రముఖ కాంగ్రెస్ వాదులతో సహా పార్లమెంటులోనే 197 మంది ఇటీవల సంయుక్త పార్లమెంటరీ బృందం ఏర్పడడం గమనార్హం. ఈ సమస్యపైన బక్కతను సమీకరించ ప్రాతిపదికపై నిర్మించవచ్చునని దీనిని బట్టి స్పష్టపడుతున్నది. అలాగే, అమెరికా అణ్వాస్త్ర గొడుగు కూడానే ప్రతిపాదనలో గర్భితమవున్న ప్రమాదాలను కూడా బహిర్గతం చేయాలి. మన జాతీయ ప్రయోజనాలకు, సార్వభౌమాధికారానికి ఈ ప్రతిపాదన తీవ్ర ప్రమాదం తెచ్చి పెడుతుంది.

ఇన్ని చిక్కులు వున్నప్పటికీ, సరిహద్దులో తలెత్తి ఉన్నత్కతలు పెరిగే అవకాశాలు వున్నప్పటికీ, దాని దృష్ట్యా జాతీయ రక్షణ విషయంలో జాగ్రదావస్థ అవసరమే అయినప్పటికీ. తాష్కెంట్ సత్ఫలితాన్ని నంగీకరించడం, భారత-పాకిస్తాన్ దేశాలమధ్య సత్సంబంధాలను పెంపొందించడం, ఉపఖండ దేశాల మధ్య సంబంధాలను విషమింపచేయజూస్తున్న అభివృద్ధి నిరోధకశక్తులప్రయత్నాలను గట్టిగా ప్రతిఘటించడం దేశంలోని ప్రజాతంత్ర శక్తుల ప్రధాన కర్తవ్యంగా వుంటుంది. తాష్కెంట్ ఒప్పందాన్ని పూర్తిగా అమలుజరిపాలని భారతదేశం పట్టుబట్టాలి. ఈ విషయంలో ఏర్పడిన చిక్కులను అధిగమించడానికి సోవియట్ యూనియన్ సద్భావాన్ని వినియోగించుకోవాలి. సోవియట్ యూనియన్ మధ్యవర్తిత్వంతో భారత,పాకిస్తాన్, అధ్యక్షులు మరొక పర్యాయం శిఖరాగ్రసమావేశం జరపడంవల్లనైనా చిక్కులు చేరుకగలవు. భారత పాకిస్తాన్ దేశాల మధ్య ఇరుగుపొరుగు సత్సంబంధాలున్నపుడు మాత్రమే ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ, వాణిజ్య, ఆర్థిక సహకార పునరుద్ధరణ సాధిస్తే 1147 బారాల విరమణరేఖ ప్రాతిపదికపై, ఉపఖండం అంగీకారయోగ్యమైన కొన్ని సమస్యల్లో, ఆ రేఖను అంతర్జాతీయ సరిహద్దుగా పరిగణించి. కాశ్మీరు సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి దారితీయగలవు.

యుద్ధాలకు, సామ్రాజ్యవాద ఆధిపత్యాలకు, తుర్కలకు కాశ్మీరులోయ లోనవుతూ వస్తున్నది. అందుచేత కాశ్మీరులో ప్రజాతంత్ర అభివృద్ధి, ఆర్థిక, సాంఘికాభివృద్ధి పరిస్థితులు పరిణతి పరిణతి పొందించడానికి ఇదొక ప్రధాన సమస్యగా నిలుస్తుంది. కనుక, భారత ప్రభుత్వం కాశ్మీరు ప్రజలు పూర్తి అవకాశాలు పొందేటట్టు చూడాలి. తమ ఆర్థిక విధానాన్ని అభివృద్ధి చేసుకోవడానికై వారికి పూర్తి సహకారం అందేటట్టు చూడటం. భారతదేశంలో ప్రజాతంత్ర ఉద్యమం, భారత ప్రభుత్వం విముక్త ధర్మం అవుతున్నది, ఆ ప్రాంతంలో తక్షణావసరాలకు ప్రత్యేక ప్రాధాన్యం నివ్వవలసి వస్తుంది. కాశ్మీర్ ప్రజల జీవన స్థితిగతులను మెరుగు పర్చవలసిన వారి ప్రజాతంత్ర హక్కులను భద్రపర్చవలసిన అవసరంవుంది. అదే సమయంలో భారతీయ గుత్తపెట్టుబడులు కాశ్మీర్ లోయలోకి ప్రవేశించడం అరికట్టాలి. భారత రాజ్యాంగంలో 370 వ నిబంధన క్రింద కొన్నిప్రయోజనకరమైన రక్షణలను కాశ్మీర్‌కు ఇకముందు కూడా కలుగచేయాలి.

పాకిస్తాన్‌లో ప్రజాతంత్ర ఉద్యమాభివృద్ధి

ఇటీవలకాలంలో పాకిస్తాన్‌లో ప్రజాతంత్ర ఉద్యమం పెద్ద ముందంజ వేసింది. భారత-పాకిస్తాన్ యుద్ధం తీవ్రమయినలో సాగుతున్న రోజులలోనే, భారతదేశంతోమైత్రిని వాంఛిస్తూ కూడుపాకిస్తాన్‌లో ప్రజా ప్రదర్శనలు జరగటం ఇందుకొక స్పష్టమైన నిదర్శనం భారత దేశంలోని ప్రగతిశీలశక్తులు పాకిస్తాన్‌లోని ప్రజాతంత్ర ఉద్యమంతో సన్నిహితంగా సంబంధాలలోను (రాజకీయ, ట్రేడ్ యూనియన్, సాంస్కృతిక, తదితరమైనరంగాలలో) తిరిగి సంబంధాలను నెలకొల్పుకొనడానికి అవసరమైన పద్ధతులన్నింటినీ నైకొనాలి. తాష్కెంట్ సద్భావాన్ని అమలుజరిపి, ముందుకొనిపోవడానికి ప్రస్తుత పరిస్థితిలో ఇలాంటి బక్కత జరిగినమైన శక్తిగా ఉనికిస్తుంది.

భారత చైనా సంఘర్షణను సామ్రాజ్యవాదులు ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్యవాదం తన ప్రాబల్యప్రయోజనాలను విస్తరించుకొనడానికి ఉపయోగించుకొంటున్నది. ఈ సంఘర్షణను పునస్కరించుకొని సామ్రాజ్యవాద శక్తులు భారత దేశంలోకి జొరబడ జూస్తున్నవి. భారతీయ జీవితంలోని వివిధ రంగాలపై తమ ప్రభావాన్ని పెంచుకొనడం ద్వారా చైనా ప్రతిఘటించడమనే మిషతో భారతదేశాన్ని తమ కౌగిలిలోకి తీసుకొనడానికి ఆ శక్తులు ప్రయత్నిస్తున్నాయి. భారత-చైనా సంఘర్షణ కొనసాగినందువల్ల భారతదేశంలోని అభివృద్ధినిరోధక శక్తులు బలీయమైన శక్తిగా ఉనికిస్తుంది.

భారత చైనా సంఘర్షణను సామ్రాజ్యవాదులు ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్యవాదం తన స్వార్థప్రయోజనాలను వినియోగించుకొనజూస్తున్నవి. ఈ సంఘర్షణను పునస్కరించుకొని సామ్రాజ్యవాద శక్తులు భారత దేశంలోకి జొరబడ జూస్తున్నవి. భారతీయ జీవితంలోని వివిధ రంగాలపై తమ ప్రభావాన్ని పెంచుకొనడం ద్వారా చైనా ప్రతిఘటించడమనే మిషతో భారతదేశాన్ని తమ కౌగిలిలోకి తీసుకొనడానికి ఆ శక్తులు ప్రయత్నిస్తున్నాయి. భారత-చైనా సంఘర్షణ కొనసాగినందువల్ల భారతదేశంలోని అభివృద్ధినిరోధక శక్తులు బలీయమైన శక్తిగా ఉనికిస్తుంది.

భారత-చైనా నిర్యుద్ధసంధి ఆవశ్యకత

ఆసియాలోని రెండు పెద్ద రాజ్యాలమధ్య శత్రుత్వం కొనసాగడంవల్ల, ఆసియా ఆఫ్రికా రాజ్యాలమధ్య సౌహార్దానికి, ప్రపంచ శాంతికి పెద్ద ప్రతిబంధకం ఏర్పడుతున్నది. చైనా తన శత్రుత్వ వైఖరిని కొనసాగించినప్పటికీ, భారతదేశం స్వయంగానైనా లేక మిత్రులైన తటస్థ రాజ్యాల మధ్యవర్తిత్వం ద్వారానైనా చైనాతో శాంతియుత పరిష్కారానికి గల అన్ని అవకాశాలను పరిశోధించడం మొత్తంమీద భారత ప్రజా ప్రయోజనాలకు, అనుగుణంగా వుంటుంది. సరిహద్దు సమస్య పరిష్కారం అయ్యేలోగా, ఉభయ దేశాలు తక్షణ సంధిచేసుకోవలసిన ప్రతిపాదనను భారతదేశం చైనాకు పంపించాలి.

సామ్రాజ్యవాద దురాక్రమణ ధోరణి తీవ్ర రూపం దాల్చుతున్నందున, మన అలీన విధానాన్ని బలిష్టమైన, క్రియాశీలమైన నికరమైన సామ్రాజ్య వ్యతిరేక, చలన వ్యతిరేక శక్తులపైన బట్టివుంచ మొనర్చవలసిన అవసరం ఏర్పడుతున్నది.

సామ్రాజ్యవాదం తన దాడులను తీవ్రతరంచేస్తున్నప్పుడ్యా భారతదేశం అంగోలా, మొజాంబిక్, తదితర పోర్చుగీస్ వలస ప్రాంతాలలోని ప్రజలను, దక్షిణాఫ్రికా జింబాబ్వే (దక్షిణ రొడీషియా) ప్రజలను, జాతీయ స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్న తదితర ప్రజలందరికీ సౌహార్దక సహకారాన్ని అన్ని విధాల పెద్ద ఎత్తున అందజేయవలసి వుంటుంది.

ఇతర దేశాల ప్రజల స్వాతంత్ర్యంపై అమెరికా సామ్రాజ్యవాదులు తమ దురాక్రమణ దాడులను తీవ్రతరం చేసిన సమయంలో, ముఖ్యంగా వియత్నామ్‌లోను, డ్యూబాపైనా, డొమినికన్ రిపబ్లిక్, తదితర దేశాలపైన తన దురాక్రమణ దాడులను తీవ్రతరం చేసిన సమయంలో, భారతదేశం మౌనం వహించడం ప్రపంచంలో మన భారత దేశ ప్రతిష్ఠను తీరని కళంకం తెచ్చిపెట్టింది. గట్టి సామ్రాజ్యవాద వ్యతిరేక వైఖరినవలంబించి అన్ని దేశాల జాతీయ స్వాతంత్ర్యాన్ని ఎలుగెత్తి చాటే వైఖరి చేపట్టడం ద్వారామాత్రమే ప్రపంచంలో ఒకప్పుడు భారతదేశం అర్జించుకొన్న మహత్తర పేరు ప్రతిష్ఠలను, గౌరవాన్ని తిరిగి పొందగలుగుతాం.

ఆదివాసుల ప్రజాతంత్ర కోర్కెలు

మన దేశంలోని అనేక కొండజాతి, అడివాసుల ప్రజలు తమకు స్వపరిపాలనాధికారాలుగల ప్రజాతంత్ర రాష్ట్రాలు కావాలనికోరుతున్న న్యాయమైన కోర్కెలను వినియోగించుకొంటూ, సామ్రాజ్య వాదులు కుట్రలు పన్నుతూ సరిహద్దు పరిస్థితిని పరింత విషమింపచేస్తున్నారు. తూర్పు ప్రాంతాలలోని కొన్ని ప్రాంతాలను భారతదేశం నుండిచ్చారాలని సామ్రాజ్య వాదులు పన్నాగాలు పన్నుతున్నారు.

గిరిజన ప్రజల ప్రజాతంత్ర వాంఛలను కాంగ్రెసు ప్రభుత్వం నెరవేర్చలేకపోయింది. కేవలం అవకాశంగా తీసుకొని బ్రిటిషు సామ్రాజ్య వాదులు పాకిస్తాన్ ఏజంట్లు భారతదేశంనుండి నాగాలు, మిజోలు చీరిపోయేటంతవరకు తీవ్రపోరాటాలు సాగించేట్టు పురిగొల్పుతున్నారు. భారతదేశ సమైక్యానికి తీరని ప్రమాదం తెచ్చిపెట్టగలుగుతున్నారు.

సరిహద్దు ప్రాంతాలలో శత్రుత్వం వహించిన లేక అంతర్వర్తి దెబ్బతిన కొంత జాతుల ప్రజానీకం మధ్య కేవలం సైనిక దృష్టితోనే, శక్తివంతమైన జాతీయరక్షణ నాదాన్నంకాని పని. అందుచేత. జాతీయరక్షణ ప్రయోజనం దృష్ట్యానైనా, కొంతజాతుల ప్రజలపట్ల సరియైన ప్రజాతంత్ర వైఖరిని అవలంబించడం తక్షణావసరమవుతున్నది.

ఇంతవరకు, ఇటీవల కాలంలో సంభవించిన అత్యంత తీవ్రమైన పరిణామం మన ఆర్థిక వ్యవస్థ సంక్షోభం మరింత తీవ్రతరం కావడంగా పేర్కొనాలి. ప్లానింగ్ అభివృద్ధి కార్యక్రమం మొత్తంగా సంక్షోభంలో పడ్డాయి. సామ్రాజ్యవాదులు ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్యవాదం, దేశీయ గుత్తపెట్టుబడులకు ప్రయోజకరమైన సౌకర్యాలను వరుసగా ఒక్కొక్కటే కల్పిస్తున్నది.

దేశంలో ఆర్థిక సంక్షోభ స్వరూపాలు

ఈ సంక్షోభం ప్రధానంగా ఈ క్రింది రూపంలో వ్యక్తమవుతున్నది.

-ఆహార కొరత. ఆహారపదార్థాల ధరల పెరుగుదల: ఇందుకు ప్రధాన కారణాలు. వ్యవసాయ సంస్కరణలను విచ్ఛిన్నం చేయడం, గుత్తపెట్టుబడిదారీ సంస్థలు, జడా టూస్వాములు లాభార్జనపరులైన దొంగ నిల్వదారుల పట్టు పెరగడం. తత్ఫర్యవసానంగా దొంగనిల్వలు, దొంగవ్యాపారం పెరగడం దేశంలో లక్షలాది ప్రజలు కడుపు నాకపడటం ఆకలి బాధలకు లోనుకావడం;

-అంతూఅంచూ లేకుండా పెరిగిపోతున్న ద్రవ్యోల్బణం, ఆకాశాన్నంటుతున్న ధరలు.

-దేశీయవనరులు, విదేశీయవనరులలభ్యం కాక సంక్షోభం, దీనికి ప్రధానకారణం సామ్రాజ్యవాదం, జడాస్వాములు, గుత్తపెట్టుబడిదారులకు అనేక సౌకర్యాలు కలుగజేస్తూ, రాజీపడడం తత్ఫర్యవసానంగా నల్లధన ప్రణాళికను రూపొందించ లేకపోవడం.

— పారిశ్రామిక కోత్త తిలో సంక్షోభం. అభివృద్ధి రేటు జనరల్‌గా పడిపోవడం. ముఖ్యంగా ముడిసరుకులు, విడిభాగాలు మున్నగు వాటికోసం సామ్రాజ్యవాద దేశాలపైన ఆధారపడివున్నపరిశ్రమలలోను, స్వంత దాయకమైన పద్ధతుల రాజ్యాల మార్కెట్టుపైన ఆధారపడిన పరిశ్రమలలో ఈ సంక్షోభం మరింత తీవ్రంగా వుంది. దీనికి సామ్రాజ్యవాదుల ఆర్థిక దిగ్బంధనం కారణం; ఇది పరిశ్రమలు మూత పడడానికి, లే ఆఫ్‌లు ప్రకటించడానికి, రిట్రెంచిమెంటుకు దారి తీస్తున్నది.

— నిరుద్యోగుల సంఖ్య, పూర్తికాలం ఉద్యోగ వసతి లేనివారి సంఖ్య పెరిగిపోతూ వున్నది.

అభివృద్ధినిరోధక గుత్త పెట్టుబడిదారుల కూటమి ఈ సంక్షోభాన్ని అన్నివిధాల తీవ్రతరం చేయడానికే చూస్తున్నది. కార్మికుల వేతనాలు, కనుపుపత్తులు, బోనస్, ఉద్యోగ భద్రత (లేదనలైజేషన్, ఆటోమేషన్ ద్వారా) లపై దాడి చేయాలని ఆ కూటమి ప్రయత్నిస్తున్నది అన్ని రంగాలలోనుగల ప్రజా జీవితంపై దాడికి అని సిద్ధపడుతున్నది. ఈ సంక్షోభంనుంచి బయటపడాలంటే, అమెరికా పెట్టుబడికి దాసోహమనక మొర్కుడే మార్గమని అది ప్రచారం చేస్తున్నది. ఆ కూటమి అందుకోసం గట్టిగా పట్టుబట్టుతున్నది.

మానవ ప్రణాళికాలక్ష్యాలు అనేకం నెరవేరలేనన్న విషయం అంతా అంగీకరిస్తున్నటివే, ప్రపంచ బ్యాంక్ ఆమోదం పొందితేకన్న, అమెరికా తాను యిచ్చే సహాయం ఎంతో చెప్పితే తన్న, నాల్గవ ప్రణాళికను రూపొందించడంకూడా సాధ్యం కానంతగా పరిస్థితి నేడు దిగజారిపోతుంది.

స్వతంత్ర ఆర్థిక విధానానికి ప్రాతిపదికలు

సోషలిస్టు దేశాలు, ముఖ్యంగా సోవియట్ యూనియన్ సహకారంతో నిర్మించేటానికి ప్రయత్నం, పరిశ్రమలరంగం ఇంతకాలం భారత దేశం అనుసరిస్తూవచ్చిన స్వతంత్ర ఆర్థికాభివృద్ధి పథానికి మూలకారణంగా పుంటూ వచ్చాయి దీని సహాయంతోనే భారతదేశం గత ఏడేళ్ళుగా సమాజవాద విధానాన్ని ప్రతిపాదించి తన ఆర్థిక పురోగమనం పటిష్ఠపరచడం చేసుకొనుగల్గింది.

అయితే భారతదేశాన్ని పెట్టుబడిదారీ మార్గంలో అభివృద్ధి చేయాలన్న పాలక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్నాళ్ళు అవలంబిస్తూ వచ్చిందన్న సంగతి నిర్వివాదాంశం. దానివల్లనే కాంగ్రెసుప్రభుత్వం పరస్పర నేరకరణ సమస్య పట్టేసరికి సామ్రాజ్యవాదం వైపుకు గుత్త పెట్టుబడి దారులవైపే మొగ్గుచేస్తుంది. అలా విదేశీ గుత్త పెట్టుబడివారులవైన ఇటు లోటు గుత్త పెట్టుబడిదారులవైన, అలాగే జడాస్వాములవైన తీవ్రమైన చర్యలు తీసుకోవడానికి నిరాకరిస్తున్నది. ఈ ధరక వల్లనా చెప్పుడు మేలిపెట్టి దక్కు గుణకం

రేడియో

శుక్రవారం — జూన్ 24
శక 1888 ★ ఆషాఢ 3

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, భక్తి సంగీతం; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా: 6-45 సూక్తి ముక్తావళి; 6-50 వాద్య గోష్ఠి; 7-00 తె. వా: 7-15 గాంధీ మార్గము; 7-40 వయొలిన్; 8-00 ఆం. వా: 8-15 హిం.వా: 8-30 హై. వలె: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు - వి. వలె; 1-00 వి. రికీలే: 1-30 ఆం. వా: 1-40 చిత్రమాలిక: 1-50 తె.వా: 2-00 వాతావరణ సూచన: 2-10 ఉ. వా: 2-20 సుగంధ సంగీత: 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు. 5-35 లలిత సంగీతం; 5-50 వద్య పఠనం; 6-00 ఆం. వా; 6-05 ప్రాం. వా-(ఢిల్లీ:) (హైద్రాబాద్. కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా: 6-25 ప్రస్తుతాంశం: 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి: 7-00 తె. వా: 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు: 7-30 వి. రికీలే; 7-45 కర్ణాటక సంగీతం: 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం.వా: 9-15 ఉ.వా: 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము - తెలుగు - (తుగ్లక్ 2 వ భాగం): 10-30 ఆం. వా: 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ: 6-10 భక్తిరంజని: 6-40 ఆం. వా: 6-45 సూక్తిముక్తావళి: 6-50 వి. రికీలే: 7-00 తె. వా: 7-15 వి. రికీలే: 7-40 విరామ సంగీతం: 7-45 సంగీతశిక్షణ: 8-00 ఆం. వా: 8-15 హిం. వా: 8-30 ఖయాల్: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు - వి. వలె; 1-00 వి. రికీలే: 1-30 ఆం. వా: 1-40 చిత్రమాలిక: 1-50 తె.వా: 2-00 వాతావరణ సూచన: 2-10 ఉ. వా: 2-20 సుగంధ సంగీత: 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు. 5-35 లలిత సంగీతం: 5-50 వద్య పఠనం: 6-00 ఆం. వా; 6-05 ప్రాం. వా-(ఢిల్లీ:) (హైద్రాబాద్. కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా: 6-25 ప్రస్తుతాంశం: 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి: 7-00 తె. వా: 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు: 7-30 వి. రికీలే; 7-45 కర్ణాటక సంగీతం: 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం.వా: 9-15 ఉ.వా: 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము - తెలుగు - (తుగ్లక్ 2 వ భాగం): 10-30 ఆం. వా: 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

333.3 మీ. (900 కిలో సై.)

సాయంత్రం 5-30 నుండి రా॥ 10-35 వరకు శనివారములు మాత్రము

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

మద్రాసు - (బి)

39.42 మీ. (3335 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6-00 హై.ఎ.వలె; 7-45సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హై. ఎ. వలె: 8-30 క్లారినెట్; 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె. 2-10 గానసుధ: 2-20 హై. ఎ వలె: 2-30 ప్రసార సమాప్తి:

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె; 7-00 తె. వా: 7-15 హై. ఎ. వలె; 9-15 అంగ్లం; 9-30 హై. ఎ. వలె: 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసారసమాప్తి;

లేబర్ కాంట్రాక్టు సొసైటీలకు రాతిక్వారీల లీజు

మైలవరంబ్లాక్ వ్యవసాయ కార్మిక సదస్సు డిమాండ్

మైలవరం, జూన్ 20

లేబర్ కాంట్రాక్టు సొసైటీలకు రాతి క్వారీలను లీజు కివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ, కృష్ణాజిల్లా మైలవరం బ్లాక్ వ్యవసాయ కార్మిక సదస్సు తీర్మానించింది.

మైలవరంబ్లాక్ వ్యవసాయ కార్మిక సదస్సు ఈ నెల 18 వ తేదీన మైలవరం ట్రావెలర్స్ బంగళాలో శ్రీ రామిశెట్టి రామయ్య గారి అధ్యక్షతన జరిగినది. సభకు 24 గ్రామాలనుండి 150 మంది ప్రతినిధులు వచ్చారు.

కంకిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు, కృష్ణాజిల్లా వ్యవసాయకార్మిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ మైనేని లక్ష్మీనరసింహారావు గారు సదస్సును ప్రారంభోపన్యాసం చేశారు.

కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ బొడ్డు దేవసుందరం మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగార్లు కూడా ఉపన్యసించారు.

సభను ప్రారంభిస్తూ శ్రీ మైనేని లక్ష్మీనరసింహారావు ఈ నాడు దేశంలో అతినికృష్ట జీవితం గడుపుతున్న వ్యవసాయ కార్మికులు నివసించేందుకు సరియైన ఇళ్లు, తిండి, బట్ట, వైద్య సౌకర్యం లేకపోవుటతో, స్వాతంత్ర్యం వచ్చినతర్వాతకూడా ఈ 18 సంవత్సరాలలో రోజు, రోజుకూ ఎలా కృంగిపోయున్నారో కండ్లకు కట్టినట్లు వివరించారు. ఇందుకు వ్యవసాయ కార్మికులు ఐక్యంగా తమ ప్రభుత్వ తెలుపుకోవడం, చేతనాలు పెంపుకొనుటకు తమలో భాగంగావున్న పోలేళ్ళ జీతాలు పెంచుకునేందుకు, క్రమబద్ధంగా ఉద్యమాన్ని నిర్మించుకొనవలసిన ఆవశ్యకతను గురించి వివరించారు.

దేశంలోనున్న చిన్న ఉద్యోగులు, ఆర్. టి. సి. పనివారు ఉపాధ్యాయులు అధిక ధరలకు అనుగుణంగా తమ వేతనాల పెంపుకోసం సాగించిన పోరాటాలవలన ఎలా కొంతవరకు వేతనాలు పొందగల్గినారో వివరించారు.

రోజుకొక యజమాని క్రింద పనిచేస్తూ రకరకాల వస్త్ర రైతులకు పనులు చేస్తూ ఎవరు శత్రువులో, మిత్రులో కూడా తెలియని అనిశ్చిత పరిస్థితి వున్న వ్యవసాయ కార్మికుడు సంఘ చైతన్యంతో, దీన రైతు, మధ్యతరగతి రైతును కలుపుకుని వారికున్న అధిక శిస్తు, ఎరువులు, విత్తనాలు, పనిముట్లు వగైరా సరియైన ధరలకు రాబట్టుకునేందుకు కృషిచేయవలసి వుందన్నారు. అధ్యంగా వ్యవసాయ కార్మికునికున్న పోలంపనికాక దేశంలో పారిశ్రామికంగా పని దొరికే ఏర్పాటు జరుగునట్లు అధికధరలు అరికట్టుటకు దూరదృష్టితో కూడిన పోరాటం చేయాల్సిన అవసరం గురించి కూడా తెలిపారు.

హరిజనుల ఇండ్లస్థలాల విషయం ప్రస్తావించి లోగడవున్న అక్రమంకులను కొన్నింటిని ప్రతిపక్షంలోనున్న శాసనసభ్యులు తొంగుపట్టుచేసిన కృషిని వివరించారు. స్థానికశాసన సభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు మైలవరంబ్లాక్‌లో కృష్ణ వరదలవల్ల వున్న ఇబ్బందుల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చి ఇండ్ల స్థలములకు 5 లక్షలు ప్రత్యేక నిధుల మంజూరు 30 వేల రూపాయలు కేటాయింపజేశారన్నారు. ప్రతి పక్షంలో నున్న శాసనసభ్యులకు ఈ ప్రతిష్ఠ ఎక్కడ దక్కుతుందో నని కృష్ణాజిల్లా పరిషత్తులోని కాంగ్రెసులోని నాయకులు ఈ కేటాయింపులను రద్దు చేయుటకు చేసిన యత్నాని అడ్డగించి, ఆ 30 వేల రూపాయలు బ్లాక్‌లోని 8 గ్రామాల వ్యవసాయ కూలీలకు దక్కునట్లు చేసిన కృషిని తెలియచెప్పారు, ఇటువంటిని అర్థం అయ్యేట్లు పేదప్రజలు తెలుసుకునేందుకు తమ జీవిత విధానం దాగుపడేందుకు వ్యవసాయకార్మిక సంఘాన్ని పటిష్ఠవంతంగా నిర్మించుకోవలసిన ఆవశ్యకతను తెలిపారు.

జిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ బొడ్డు సుందరంగారు హాజరుకూడా జిల్లాలో వ్యవసాయ కార్మికులను ప్రాంతాని కొకరకంగావున్న పరిస్థితిని వివరించి అయా ప్రాంతాలలో వారికి అనుగుణంగా కోర్కెలను సాధించు కొనుటకు అక్కడి వ్యవసాయ కార్మికులను మేలుకొల్పి పునర్నిర్మించవలసి వున్నదని చెప్పినారు.

ప్రభుత్వం ఎన్ని పెద్ద పెద్ద మాటలు చెప్పినా జిలహీసుడు అయిన వ్యవసాయ కార్మికుని పట్టదు పట్టేటప్పటికి తగిన సహాయం అందించుటం లేదన్నారు. మూడు ప్రణాళికలు మునిసిన, అట్టడుగునున్న వ్యవసాయ కార్మికునికి కనిన అవసరాలు తీర్చలేకపోగా, రోజు, రోజు పెరిగే ధరలవల్ల మార్కెటులోనున్న సరుకులు తప్పక ఉపయోగించుకోవాలనున్న కొద్దిపాటి మనిషిని పరిస్థితి ఏర్పడినదన్నారు. ఇట్లాపోతే ముందు ముందు ఎటువంటి దైన్య పరిస్థితి ఏర్పడుతుందో తలచుకు అందుకుంటూ నున్నదన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన 70 లక్షలు ఎకరాలు బంజరు వున్నదని చెప్పుకున్నారు. దీనిలో సాగుచేసుకుంటున్న పేద వ్యవసాయ కార్మికులకు ఇంతవరకు పట్టాలుయిచ్చి, హక్కుకల్పచేయకపోగా, దెనాల్టీలమీద దెనాల్టీలు విధిస్తూ వేధిస్తున్నారన్నారు, అదే విధంగా జిల్లాలోనున్న సాగుకు లాయకైన భూమిని దెట్టులేకున్న రిజర్వు ఫారెస్టుగా నామోదుచేసి అందున్న సాగుదార్లను తొలగించుటకు పూనుకొనుటలేదనీ అందు దెట్టు పెంచుటకు పూనుకొనుటలేదనీ అందు దెట్టు నాటాలని పరతులు విధించటం వల్లనే ఎన్నో పరతులువిధిస్తున్నారన్నారు. ఇందుకు వ్యతిరేకంగాను, అధిక ధరలను అరికట్టేందుకు ఆందోళన చేయాలన్నారు.

జిల్లా సంఘం నిర్ణయించిన ప్రకారం కూలీ రేట్లు నెంచుకునేందుకు అయాప్రాంతాలకు అనుగుణంగా పోరాడుతు కూలీ రేట్లు పోస్టర్ల జీతాలు పెంచుకోవాలని ఉద్బోధించారు.

స్థానిక శాసన సభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు సభలో మాట్లాడుతూ అధికశిస్తులు తగ్గించాలని బంజర్లకు పట్టాలు ఇప్పించాలని అధిక ధరలు తగ్గాలని పన రాష్ట్రంలో రైతులు, కూలీలు 1, 50 చేసుంచి సత్యాగ్రహం చేశారన్నారు. ఇంత ఆందోళన చేసినా ప్రభుత్వం ప్రజల కోర్కెలను పెడచెవిని పెట్టి, సత్యాగ్రహులను జైళ్లలో పెట్టటం, కేసులు బనాయించడంమాత్రం చేసిందన్నారు. అందువల్ల బలిష్ఠమైన ఐక్య ఆందోళన చేసి హక్కులు సాధించుకోవాల్సి వుందన్నారు.

ఎన్నికలో ప్రాణెక్టులుపడ్తే ప్రభుత్వానికి నష్టం వస్తుందని నైనికులను ఇన్నాళ్ళ కల్లబొల్లి కబుర్లతో ప్రభుత్వం, కాసనసభలో వచ్చే ప్రశ్నలను దాటవేస్తున్నదని చెప్పారు.

తొలుత కొటికలపూడి ఎంపాయితీ అధ్యక్షులు శ్రీ సున్నాడి కోటయ్య నాయకులకు స్వాగతం చెబుతూ, మాట్లాడినారు.

సభా అధ్యక్షులు శ్రీ రామిశెట్టి రామయ్యగారు ప్రతినిధులకు నాయకులకు అభినందన తెలుపుతు మాట్లాడిన అనంతరం సదస్సేశం ముగిసినది.

రానున్న సంవత్సరానికి మైలవరం బ్లాక్ వ్యవసాయ కార్మిక సంఘానికి అధ్యక్షులుగా శ్రీ నందూరి వెంకట్రామయ్యగార్ని ఉపాధ్యక్షులుగా శ్రీ రామిశెట్టి రామయ్యగారు కార్యదర్శిగా శ్రీ మల్లీడి కోటయ్యగార్ని, ఇంకా 21 మందిని కార్యవర్గ సభ్యులుగా చన్నుకున్నారు.

సభలో ఈ క్రింది తీర్మానాలు ఆమోదింపబడినవి.

1. బంజర్లకు వెంటనే పట్టాలు ఇవ్వాలి; 2. లేబర్ కాంట్రాక్టు సొసైటీలకు రాతి క్వారీలు లీజుకు ఇవ్వాలి; 3. బంజరు భూములను సొసైటీలకు 5 సంవత్సరాల లీజుపద్ధతిన ఇవ్వాలి; 4. కనిన వేతనాలచట్టం సవరించి న్యాయమైన రేట్లు నిర్ణయించాలి.

రూపాయి తగ్గింపును వ్యతిరేకించుటకు కేంద్ర ప్రభుత్వం అనుసరించిన పద్ధతిని గర్హిస్తూ కూడా సరైన తీర్మానం ఆమోదింపబడినది.

లోకోషెడ్డులో కాజువల్ లేబరు రిట్రెంచిమెంట్

రాజమండ్రి రైల్వే కార్మికుల అసమ్మతి

రాజమండ్రి, జూన్ 18

రాజమండ్రి లోకోషెడ్డు దగ్గర రైల్వే కార్మికుల కార్యవరణ కమిటీ ఆధ్వర్యాన నిన్న బహిరంగసభ జరిగింది. శ్రీ పంగ రాజుగారు (దక్షిణ రైల్వే మజదూర్ యూనియన్) అధ్యక్షత వహించారు.

శ్రీ పంగరాజుగారు మాట్లాడుతూ రైల్వే అధికార్లు కాజువల్ లేబరు విషయంలో రైల్వేబోర్డువారి ఆర్డర్లను ధిక్కరించి, పనగట్టుకొని కాజువల్ లేబరు విషయంలో అవలంబిస్తున్న విధానాన్ని వివరించారు.

శ్రీ శేరపు కన్నయ్యగారు (సదరన్ రైల్వే ఎంప్లాయీస్ సంఘం) మాట్లాడుతూ ఏపిఆర్ యూనియన్‌ల ఐక్యకార్యవరణ ద్వారా లోకోషెడ్డు కార్మికులకు జరుగుతూవున్నవి అన్యాయములను యే లా పరిష్కరించుకో గల్గితే వివరించారు. గతంలో టి. ఎం. ఇ. యాక్షన్‌కమిటీతో మాట్లాడినప్పుడు కాజువల్ లేబరు విషయంలో ఏ. ఎం. ఇ. యూనియన్‌ల నాయకులతో చర్చించిన విషయం వివరించారు.

తరువాత శ్రీ ఏ. వి. రమణయ్యగారు మాట్లాడుతూ రైల్వే కార్మికులకు వేజుబోర్డు యొక్క ఆవశ్యకతను వివరించి, దాన్ని సాధించుకోటానికి కార్మికులు ఐక్యతతో ఆందోళన సాగించాలని విజ్ఞప్తి చేశారు.

పురుషోత్తమపట్నంలో కమ్యూనిస్టుపార్టీ సమావేశం

భద్రాచలం జూన్ 20

భద్రాచలం తాలూకా పురుషోత్తమపట్నం (తెట్టిపాలెం) గ్రామ కమ్యూనిస్టుపార్టీ జనరల్ బాడీ సమావేశం జూన్ 6 న శ్రీ వీరం రాఘవకృష్ణ గారి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి 25 మంది హాజరైనారు. డివిజనల్ పార్టీ కార్యదర్శి శ్రీ ఏ. నాగేశ్వరరావు, శ్రీ మహమ్మద్ తహసీల్ ఎం. ఎల్. ఏ. తదితరులు హాజరైనారు.

నివాస శ్రీ సోయంపల్లి వెంకటేశ్వర్లు కార్యదర్శిగా ఆ గ్రామ కమిటీ నేర్పరిచారు, కార్యదర్శిగా ఆ గ్రామ కమిటీ నేర్పరిచారు.

ఉద్యోగులపై

విశాఖ జయాస్పత్రి సూపరింటెండెంట్ జులుం, అక్రమాలు

విశాఖపట్నం, జూన్ 20

తమయ్యాడి నివారణకు నామమాత్ర సౌకర్యాలు కూడా అభినవ పరిస్థితిలో విశాఖపట్నంలో ప్రత్యేకంగా 1961 లో క్షయ అదుపత్రిని ప్రారంభించడంవల్ల క్షయరోగులకనినవై వ్యసౌకర్యాలుఅభివృద్ధియని ప్రజలు ఆశించి ఎంతో సంతోషించారు. అటువంటి ముఖ్యమైన సూపరింటెండెంటు హోదాలోనూ ఉద్యోగులు అనువత్రి అభివృద్ధికి, తత్వారా తమ భద్రతకు కృషి చేస్తూ వస్తారు. 1965 అగస్టువరకు ప్రశాంతంగా నడుస్తున్న అనువత్రిలో నాలుగు నెలల సూపరింటెండెంటుగా జి. వి. ఏ. రంగారావుగారు అధికారం స్వీకరించడంతో రోగులకు వైద్యసౌకర్యాలు అస్తవ్యస్తమైపోయినవి. ఆయన అనాదిగా వస్తున్న పుద్యోగులను దుర్భాషలాడడం, తన తాబేదారులచే కప్పించడం, తప్పుడు రిపోర్టులు పెట్టించి క్రమశిక్షణచర్యలకు గురిచేయడం. యూనియన్‌ను, యూనియన్ నాయకులను నిందించుకూ మీటింగులు జరపడం, నిత్య కృత్యమైపోయినవి. అన్నిటికంటే ముఖ్యమేమంటే సంఘ సహాయ కార్యదర్శిని ధార్వాడ నిలవి నిన్ను నా కాలిక్రింద నేనేమైనా పరిచేస్తానని దౌర్జన్యముగా సంబోధించిన రీతిలో సంబోధించారు. ఇన్ని యిబ్బందులను మోయవున్నా పుద్యోగులు పట్టుదలతో పుండడం చూచి తన చెప్పుచేతుల్లో మెలగని ఉద్యోగులను కొట్టించుటకు వస్త్రాగాలు పన్ను తున్నారు.

ఈయన అవలంబిస్తున్న అవినీతి కార్యకలాపాలలో పుద్యోగులు పాలకులు కాలేనని దుగ్గరొంది సంఘాన్ని విచ్ఛిన్నంచేయడానికి ఆయన అశీర్వాదంతో ఒక జేబు సంఘాన్ని సృష్టించిదానికి తానే దాదాపు మైనెంటెంగా వ్యవహరిస్తున్నారని అయన వర్యలు రుజువు చేస్తున్నాయి. ఈ సందర్భంలో సత్యంగా చేరలేనన్న కక్షలో నిబంధనలకు విరుద్ధంగా ఏకు గురు శ్రీ పుద్యోగులకు, ఒక మగ పుద్యోగిని పనిమంటి తొలగించి, పారిశ్రామిక తగాదాల చట్టాన్ని బాహాటంగా ఉల్లంఘించారు. రోపల రోగికి ఇంజక్షన్ చేయనే ఆరోపణతో శ్రీ వి. కొండ అనే యం. యస్. ఓ. పు అక్రమంగా తర్జరపడ చేశారు. ఇదే నిజమైతే రోగులకు కావలసిన వైద్య చికిత్స ఈ సూపరింటెండెంటు హయాంలో అభివృద్ధం లేదనే కదా! ఇక ప్రమోషనులకు అర్హత కలిగిన పుద్యోగులున్నప్పటికీ, సాటుకు మాసు, వయస్సుమళ్లిన విద్యా జూన్యులైన తన అక్రమాలకు అక్రమ పన్నులకు లోనై ఉద్యోగాలు కల్పిస్తూ ప్రభుత్వ వుత్తర్వులను ఉల్లం ఘిస్తున్నారు.

ఈ సూపరింటెండెంటు నిరంకుశపాలనను సరొక క్షుచ్చుటనక ఏమంటే, రెగ్యులరైజు కాకపి, పర్మినెంటు అయిన పుద్యోగులను కారణాలు తెలియజేయకుండానే తమ విద్యాయోగ్యతలు తెలియజేసే పత్రాలు మే 20 లోగా తనకు దాఖలు చేయకపోతే జూన్ నెల జీతం యివ్వబడదని ఇప్పటికి రెండు సార్లు జెవిరిస్తూవచ్చినులుకారీ చేశారు. అంతేకాదు 1961 నుండి నర్సీసులో ఉన్న సీనియరు పుద్యోగులను అప్పటి సూపరింటెండెంటు 1965 ఏప్రిల్‌లో పై పోస్టులలో ప్రమోట్ చేస్తే, ఈ సూపరింటెండెంటు ఆ ఆర్డర్లను సవరిస్తూ, కాలాల్కరంగా ఎప్పాయింటు చేసుకున్నట్లుగా వాటి స్థానే కొత్తఆర్డర్లు యిచ్చారు. ఈవర్యలను ఎన్నటి కప్పుడు ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు తెలియజేయబడుతూనే వున్నది.

236 మంచాలు కలిగిన అనువత్రిలో రోగులు లేరనే సాకుతో పై తెలిపిన ఎనిమిది మంది పనివారలను రిట్రెంచిమెంటు చేసి సూపరింటెండెంట్ నిబంధనల ప్రకారం 250 మంచాలు లేకపోయినప్పటికీ తన తాబేదారైని లేఖరకు రీని అదేపోస్టులో కొనసాగించడం ప్రభుత్వం కళ్ళుగప్పి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడమే. తమయోగులు అనువత్రి సౌకర్యాలులేక బాధపడుతున్న రతలోజులలో 236 మంచాలు కలిగిన అనువత్రిలో 60 మంది రోగులైనా లేరంటే లోగట్టు పెడుమార్గాన్నే తెలియాలి.

ఈ అనువత్రిలో అయన చేస్తున్న అక్రమాలు చాలవన్నట్లుగా ప్రక్కనున్న అంటువ్యాధుల అనువత్రికి అయనను ఇన్‌చార్జి సూపరింటెండెంటుగా ప్రభుత్వం నియమించింది. దాన్ని పుచ్చుకొన్న మరుసటిరోజునే రాత్రి డ్యూటీలో నిద్రపోతున్నారనే సాకుతో కొంతమంది పనివారలను 2 సం॥ ఇంక్రిమెంట్సు నిలుపుదల చేస్తానని ఎట్టి విచారణ లేకుండా మెమోలు జారీచేశారు.

కాపుర సోదర ప్రజానీకం, కార్మిక సోదరులు ఈ విషయములను పరిశీలించి పుద్యోగులపై జరుగుతున్న అక్రమాలను నివారించి రక్షించి కోర్కెలసాధనకు తమ సహాయ సహకారాలనిచ్చి, సూపరింటెండెంటు బదిలీ అయేంతవరకు ఆందోళనచేయాలనికోరుతూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్‌యూనియన్, టి. బి. సరియు ఐ. డి. ప్రాంచి ఒక ప్రకటన చేసింది.

1. అక్రమంగా రిట్రెంచ్‌మెంటు చేసిన 8 మంది పనివారలను తిరిగి సర్వీసులో నియమించాలి.

2. అక్రమంగా బర్తరఫ్ చేసిన యం. యస్. ఓ. శ్రీ వి. కొండను తిరిగి పనిలో చేయాలి.

3. సీనియారిటీ ప్రకారం ప్రమోషనులు యివ్వాలి.

4. నిబంధనలకు విరుద్ధంగా చేసిన పైచర్యను రద్దు చేయాలి.

5. అక్రమంగా జారీచేసిన మెమోలను ఉపసంహరించాలి.

కాంగో అధ్యక్షులు మొబుతూను హత్య చేయడానికి ప్రయత్నించాడన్న నేరంపై కాంగో మాజీ విదేశాంగ మంత్రిపై ఈ నెల 7న బహిరంగ విచారణ జరిపారు.

అమెరికా వత్తిడికి కాంగ్రెస్ ప్రభుత్వ దాసోహం

(3 వ పేజీ తరువాయి)

స్వతంత్ర ఆర్థికాభివృద్ధి అనేది కొనసాగినప్పటికీ, భారత ఆర్థిక విధానంలో విదేశ పెట్టుబడులు జొరబడడం, బారతీయ గుత్త పెట్టుబడులు బలపడడం, సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కావడం, పెరిగే దేశ సంపదలోనూ పేదరిక్రం మరూ పెరగడం అనే పరిణామాలు సంభవించాయి.

అంతేకాదు, వ్యవసాయరోత్పత్తిని పెంచాలంటే దానికి కాంగ్రెసు ప్రభుత్వం నేడు పుయిత్నిలో రాజీపడే విధానాన్ని, పెట్టుబడిదారీ ఆధారపడే విధానాన్ని అవలంబించడం వల్ల ప్లానింగ్, స్వతంత్ర ఆర్థికాభివృద్ధి ముఖ్యంగా వ్యవసాయరంగంలో, సంక్షోభం తీవ్రతరమైంది. మూడవ ప్రణాళికాలంలో, వ్యవసాయోత్పత్తిఅనేది పెరిగినట్లే అటు తరువాత అది పూర్తిగా స్తంభించిపోయింది. తత్ఫలితంగా ఆహార సంక్షోభం మరింత తీవ్రతరమైంది. కొన్ని ముఖ్యమైన పంట సరుకుల కొరతఏర్పడింది. హామీపంతుని తోకపలె అంచుతంచుకోలేకుండా పెరిగిపోయిన ఆహార ఎగుమతుల వల్ల అనేక పంటలు కోట్ల రూపాయలు విదేశీమారకం హరించుకుపోకుండా, మామూలు మానాలను పరిరక్షించి, పి.ఎల్. 480 ధాన్యాలైన అధారపడవలసిన దుర్గతి పట్టింది. ఈ అభివృద్ధి నిరోధక విధానపు దివాళాకోరు తనం నుండి తగిన గుణపాఠాలను గ్రహించి నిరాకరించేదానికి కాంగ్రెసు పాలకులువ్యవసాయ సంస్కరణలు అమలుజరిపే కార్యక్రమాన్నూ వదలివేశారు. భేదభావాన్ని పురిగొల్పారు, భూములపై గరిష్ట పరిమితి హక్కానికి తూట్లు పొడిచారు. వ్యవసాయ కార్మికులకు కనిన భృతినాగాని, అలవాటు కొనడానికి చిన్న కొంపనుగాని కాంగ్రెసు పాలకులు సమకూర్చలేదు. వ్యవసాయ రంగంలో పెద్ద పెట్టుబడిదారీ క్షేత్రాలు ఏర్పడడానికి మార్గం సుగమం చేశారు. ఇంతవరకు పబ్లిక్ రంగానికి ప్రత్యేకించబడి వున్న ఎరువుల పరిశ్రమలో విదేశీ గుత్తపెట్టుబడులు దొరజడటానికి అనుమతించారు. వ్యవసాయరంగంలో ఉత్పాదకశక్తులను బంధించి వుంచుడూ సిమ్యూలేటెడ్ సంకెళ్ళను భేదించడంగా, పెట్టుబడిదారీ మార్గంలో వ్యవసాయాన్ని అభివృద్ధి పర్చాలన్న కాంగ్రెసు విధానాల పుట్టుకూ అంటూ పనదేశం ఇంత మొత్తాన్ని చెల్లించవలసి వస్తున్నది.

అంతేకాక భారత ఆర్థిక విధానంలో సైద్ధాంతిక తీవ్రమంకావడానికి, చిట్కాలు అవికం కావడానికి పెట్టుబడి దారీపథంలో అభివృద్ధిని సాధించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానమే ప్రధాన కారణం. పైగా గ్రామీణ ప్రాంతంలో మిగుల్చుకున్న బలీయమైన హ్యూమన్ సంబంధాల అవశేషాలు పనన ఆర్థిక విధానంలోకి జొరబడి, విదేశీ పెట్టుబడి దీనికి రోడ్డైనవి.

దేశీయ విదేశీయ గుత్త పెట్టుబడులను, వ్యవసాయంలో బడాస్వామ్యపర వర్గాలను అరికట్టగల్గిన విధంగా, పారిశ్రామిక, వ్యవసాయక రంగాలలో అర్థిక వ్యవస్థలో సమూలమైనమార్పులు ప్రవేశపెట్టే తప్ప, పనన దేశంలో ప్లానింగ్, అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పుడు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభం నుంచి బయటపడగల్గటం అసాధ్యం. ఇందుకు కాంగ్రెసు ప్రభుత్వం తన గతరాలవు ప్రజాస్వామికేతర విధానం నుంచి పూర్తిగా విడివడి, సామ్రాజ్య వ్యతిరేక మైన, గుత్త పెట్టుబడి వ్యతిరేకమైన సమూలమైన మార్పులను తన విధానాలలో ప్రవేశపెట్టడం అవసరం. అయితే అది ఈ విధమైన మార్పులను చేయడానికి మారు, క్రమపద్ధతులను మరింత ఎక్కువగా దోపిడీ చేయడంద్వారాను, దేశీయ గుత్తపెట్టుబడి దారీ సంస్థలకు మరిన్ని సౌకర్యాలను కలుగచేయడంద్వారాను, విదేశీ పెట్టుబడులపై ముఖ్యంగా అమెరికన్ పెట్టుబడులపై మరింత ఎక్కువగా ఆధారపడడంద్వారాను, వ్యవసాయరంగంలో స్వామ్యపరవర్గాలపై మరింత ఎక్కువగా ఆధారపడడంద్వారాను దేశీయ సమస్యలను పరిష్కరించ జూస్తున్నది. కాంగ్రెసు ప్రభుత్వ ఆర్థిక విధానంలో కానవస్తున్న కొత్త పోకడలకు, విదేశీ పెట్టుబడులకు ఒక దాని తరువాత మరొక స్థానాన్ని ఫరావత్తుచేయడం, మన స్వాతంత్ర్యానికి బంగకరంగా భారతదేశంలోని రాజకీయ ఆర్థిక పరిణామాలపై అమెరికన్ సామ్రాజ్యవాదుల ప్రభావం ప్రసరించడానికి అవకాశం కల్పించడంవంటి వాటికి కారణం ఇందులోనే వుంది.

భారతదేశానికి అమెరికా విషమ షరతులు

పన ఆర్థిక చిక్కులను, విదేశీ ద్రవ్య మారకంఇబ్బందులను,ఉపయోగించుకుంటూ మానవ కల్పిత కాటకంనుంచి భారతదేశాన్ని కాపాడే ఉద్దారకులు గా, పి.ఎల్. 480 ఆహారాన్ని ఎరగా ఉపయోగిస్తూ, అమెరికన్ సామ్రాజ్యవాదులు పన స్వాతంత్ర్యాన్ని నర్వనాశనం చేయగల షరతులను తామే చేస్తే సహాయంతో పాటు పన దేశంపై రుద్దు తున్నారు, వాను పెడుతున్న ప్రధాన షరతులివి :

— భారత ప్రభుత్వం తన ఆర్థిక విధానాన్ని, నాణ్యత ప్రకారాన్ను ప్రపంచ బ్యాంకు అదేశాల ప్రకారం తిరిగి రూపొందించాలి.

— భారతీయ పెట్టుబడులతో సమానహోదాపై విదేశీ ప్రయివేటు పెట్టుబడులు అన్ని రంగాలలోకి పూర్తిగా, స్వేచ్ఛగా ప్రవేశించడానికి అవకాశం కల్పించాలి.

—విదేశీయులకి మెజారిటీ షేర్లు, మేనేజిమెంటు కంట్రోలు అప్పగించి మార్కెట్టు మైన, భారతదైనగల కంట్రోళ్ళు నన్నింటిని తొలగించాలి.

—ప్రభుత్వ రంగం యింకెంత మాత్రం విస్తరించడానికి వీల్లేదు. ముఖ్యంగా భారీ పరిశ్రమలు, యంత్ర నిర్మాణ పరిశ్రమలలో పబ్లిక్ రంగం విస్తరణ ఆపరే పనికిరాదు. కొన్ని ముఖ్యమైన శాఖలను తిరిగి ప్రయివేటు రంగానికి బదిలీ చేయాలి.

— వాణిజ్య పంటలు (ప్రత్తి, నూనె గింజలవంటి వాటిని) అమెరికా నుండి దిగుమతి చేసుకోవాలి భారతదేశంలో ఆహారధాన్యాలను మాత్రమే పండించాలి.

— ప్లానింగ్‌లో వ్యవసాయానికి అధిక తర ప్రాధాన్యమివ్వాలి.

— దిగుమతులపై నిర్బంధాలను పూర్తిగా సవరించాలి. కంట్రోళ్ళన్నీ రద్దు చేయాలి' స్వేచ్ఛా వాణిజ్యంపై ఎలాంటి పరిమితి విధించరూడదు.

— రూపాయి విలువ తగ్గించాలి.

— ఇంకా అమెరికా ఫౌండేషన్ ద్వారా భారత విద్యావిధానాన్ని అమెరికన్ విద్యా విధానానికి అనుగుణంగా మార్చాలి.

వేతనాలు తగ్గించడంద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గించాలి. సిమ్మెలను అణచివేయాలి. ప్రజాతంత్ర హక్కులను ట్రేడ్ యూనియన్ హక్కులను కాలరాచివేయాలి.

వియత్నాం యుద్ధంలో ప్రారంభించి అన్ని విషయాలలోను అమెరికన్ విదేశాంగ విధానాన్ని బలపర్చాలి.

ఇటీవల వాషింగ్టన్ సందర్శించి కాంగ్రెస్ నాయకత్వం పంచు ఈ షరతులను అమెరికన్ పాలకులు పెట్టారు. ఈ షరతులు క్రమంగా అమలు జరుగుతున్నదే తప్ప తనిఖీచేసే కీలక పాత్రను అమెరికా ప్రాబల్యం క్రింద గల ప్రపంచ బ్యాంకు నిర్వహిస్తుంది.

ఈ షరతులన్నింటినీ ఒకేసారి మొత్తంగా అమోదించిన ఏ ప్

జిల్లా పరిషత్తు - కృష్ణా.

ఈ క్రింద వివరించిన ఉద్యోగములకు దరఖాస్తులు కృష్ణాజిల్లా పరిషత్‌వారిచే కోరబడుచున్నవి.

కృష్ణాజిల్లా పరిషత్తు అధికార ప్రాంతములలో గల ఈ క్రింద ఉదహరించిన ఉద్యోగములకు తగిన అర్హతలుగల వారి నుండి ది 9—7—1966 వ తేది - సాయంత్రము 5.00 గంటల వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తులు అరకాపు సాదా తెల్లకాగితముపైన స్వంత దస్తూరితో ఈ క్రింద తెలుపబడిన వివరములతో పంపవలెను.

.....ఉద్యోగము కొరకు దరఖాస్తు

(1) దరఖాస్తుదారుని పేరు:
(2) తండ్రి పేరు:
(3) ప్రస్తుత చిరునామా:
(4) శాశ్వత చిరునామా:
(5) పుట్టిన తేది, మరియు పుట్టిన స్థలము:
(6) విద్య మరియు సాంకేతిక విద్యార్హతలు:
(ఎ) సాధారణ విద్యార్హతలు
(బి) వృత్తిలేక సాంకేతిక విద్యార్హతలు
(7) కులము (షెడ్యూలు కులము, షెడ్యూలు తెగలకు చెందియున్నచో ఏవరములు తెలుపవలెను.)
(8) గడచిన 5 సంవత్సరములలో అభ్యర్థి ఒకవేళ వారి కంటె అధికకాలము ఉన్న చిరునామా...
(9) ఇదివరకు ఉద్యోగము చేసియున్న, వివరములు:
(10) అభ్యర్థి సంతకము

దరఖాస్తులు ఈ క్రింద సంతకము చేసిన వారిచేత పలానా ఉద్యోగమునకు దరఖాస్తు "....." అని తమకు పై వ్రాసి పంపవలయును. దరఖాస్తుతో పెన్షనొనియర్స్ యొక్క సర్టిఫికెట్ మాత్రము గజిటెడ్ ఆఫీసరుగారిచే ధృవపరచబడినవి, జతపర్చి పంపవలెను.

విద్యార్హతలు, వయోపరిమితి ప్రతి ఉద్యోగమునకు నిర్ణయించబడిన మరతులు, నిబంధనలు, ఆయా ఉద్యోగములకు ఎదురుగ వివరించబడినవి.

ప్రతి దరఖాస్తుదారు రూ. 5/-లు (అయిదు రూపాయలు) రుసుమును కృష్ణాజిల్లాలోని ప్రభుత్వ ఖజానాలలో "కృష్ణాజిల్లా పరిషత్ జనరల్‌ఫండు" జాతకు జమకట్టి అసలు చలానాను దరఖాస్తుతో జతపర్చి పంపవలెను, పోస్టులు అర్థమైనగాని, మనియార్డరుగాని, తపాలా బిళ్లలుగాని లేక మరి ఏ ఇతర విధముగా చెల్లించు రుసుము అంగీకరించబడదు. షెడ్యూలు కులములు, షెడ్యూలు జాతులకు చెందిన దరఖాస్తుదారులు ఫీజు చెల్లించ నవసరములేదు. పై రెండు తరగతులకు చెందినవారిని, నిర్ణయించిన, వయోపరిమితిన్న అయిదు సంవత్సరములు సడలించబడును. షెడ్యూలు కులములు, షెడ్యూలు జాతులకు చెందిన దరఖాస్తుదారులు ఆయా ప్రాంతీయ తహశీలుదారు లేక డిప్యూటి తహశీలుదారుల నుండి పొందిన కులము లేక జాతి సర్టిఫికెట్లను జతపరచవలెను

పైన తెలిపిన విధముగ పూర్తిచేసి పంపని దరఖాస్తులు అనామోదింపబడవు.

అభ్యర్థులు ఒకటి కంటె ఎక్కువ ఉద్యోగములకు దరఖాస్తులు పంపుకొనవలసినచో వేరువేరుగా దరఖాస్తు రుసుము కట్టి ప్రత్యేక కవర్లలో దరఖాస్తులు పంపుకొనవలెను.

గవర్నమెంటు సంస్థలలోగాని, స్థానిక సంస్థలలోగాని పనిచేయుచున్నవారు తమ తమ దరఖాస్తులను తమ అధికారుల ద్వారా పంపుకొనవలెను. ఎన్నుకొనబడిన ఏ అభ్యర్థికి, ఎన్నుకొన్న తేదీనుండి ఒక సంవత్సరము లోపున ఉద్యోగము చూపబడనియెడల, మరల ఎన్నుకొనబడనిదే ఉద్యోగమునకు అర్హుడుకాడు. ఇదివరకు జిల్లా సెలక్షను కమిటీ ముందు హాజరయి యెన్నుకొనబడిన వారికి ఉద్యోగము చూపబడని యెడల వారుకూడా ఉద్యోగమునకు మరల దరఖాస్తు చేయవలయును.

అర్హత కలిగి దరఖాస్తులు పంపిన అభ్యర్థులు ఇంటర్వ్యూకు జిల్లా సెలెక్షను కమిటీ ముందు తెలిపిన విధముగ వారి తేదీలలో వారి తెలుపుగా తెల్పిన స్థలములలో ఉదయము 8 గంటలకు వారి స్వంతఖర్చులపై హాజరుకావలయును. అర్హతకల పత్రములు ఒరిజినలు ఇంటర్వ్యూ కాలమున చూపవలెను. యస్. సి. సి., ఎ. సి. సి. మరియు స్కౌటింగు సర్టిఫికెట్లు ఉన్నయెడల ఇంటర్వ్యూ కాలమున చూపవలయును.

క్రమ సంఖ్య.	ఉద్యోగము పేరు.	జీతము-స్కేలు.	వయస్సు పరిమితి 1-8-1966 నాటికి	విద్యార్హతలు.	ఖాళీల సంఖ్య	ఇంటర్వ్యూకు హాజరుకావలసిన స్థలం. తేదీ మరియు టైము.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
1.	సీనియర్ క్లర్కు గుమాస్తాలు	రు.80-4-100-5-150 మరియు హామూలు ఎల వెన్సులు	18 సంవ॥ నుండి 30 సం॥ ల మధ్య	ఎస్.ఎస్.ఎల్.సి. గాని, దానికి సమానమైనది గాని ఉత్తీర్ణులై యుండవలెను మరియు, ఇంగ్లీషు టైప్‌రైటింగు హయ్యర్‌గ్రేడ్ ప్యాసై వుండవలెను	4	కృష్ణాజిల్లా పరిషత్ ఆఫీసు, చిలకలపూడి 20-7-66 తేదీన ఉదయము 8 గంటలకు
				షరా: ఎన్నుకొన్న అభ్యర్థులు క్యాషు సెక్యూరిటీ రు. 200/- లు చెల్లించవలెను. మరియు, బాధ్యత గల ఇద్దరు వ్యక్తులు సొంతపూచీమీద ఒక్కొక్కరు రు. 250/- లకు హామీ యివ్వవలెను.		
2	టైపిస్టులు	డిటో	డిటో	ఎస్.ఎస్.ఎల్.సి గాని, దానికి సమానమైనది గాని ఉత్తీర్ణులై యుండవలెను. మరియు, ఇంగ్లీషు టైప్‌రైటింగు హయ్యర్‌గ్రేడ్ ప్యాసై వుండవలెను	4	డిటో
3.	క్లరికల్ అసిస్టెంట్లు	రు. 80-2-90 మరియు, హామూలు ఎలవెన్సులు	18 నుండి 30 సంవత్సరముల మధ్య	మాడవపాఠం ప్యాసై యుండవలెను	15	డిటో
4.	జీపు డ్రైవర్లు	రు. 70-2-100 మరియు, హామూలు ఎలవెన్సులు	30 సంవత్సరముల లోపు వుండవలెను	మోటారు డ్రైవింగ్ లైసెన్సు	5	డిటో
				షరా: రెండు సంవత్సరముల తక్కువ లేకుండా లోగడ డ్రైవింగ్ అనుభవము పొంది యుండవలెను.		
5.	కాంపౌండర్లు (ఆయుర్వేదిక్)	రు. 70-2-100	18 సంవ॥ నుండి 30 సం॥ ల మధ్య	ఆయుర్వేద కాంపౌండరు కోర్సులో ఉత్తీర్ణులై యుండవలెను	2	డిటో
6.	యల్. టి. అసిస్టెంటు లెక్కలు	రు. 130-5-155-7½-200-10-250	18 సంవ॥ నుండి 35 సం॥ ల లోపు	బి. ఎ. లేక, బి. ఎస్. సి. (లెక్కలు) మరియు, బి. ఇడి. లేక, యల్. టి. లెక్కలలో శిక్షణ పొంది వుండ వలెను	40	డిటో
7.	యల్. టి. అసిస్టెంట్లు (సైన్సు)	డిటో	డిటో	బి. ఎ. లేక. బి. ఎస్.సి. (సైన్సు) మరియు ఎల్.టి. లేక బి. ఇడి. సైన్సులో శిక్షణ పొంది వుండ వలయును.	40	డిటో
8.	యల్. టి. అసిస్టెంట్లు (సోషల్)	డిటో	డిటో	బి. ఎ. (హిస్టరీ మెయిన్) మరియు బి. ఇ. డి. లేక బి. టి. హిస్టరీ సబ్జెక్టులో గాని. సోషల్ సబ్జెక్టులో గాని శిక్షణపొంది యుండవలెను.	20	డిటో
9.	సెక్రటేరియట్ అసిస్టెంట్లు	డిటో	డిటో	బి.కాం. మరియు బి. ఇడి. లేక బి. టి.	2	డిటో
10.	తెలుగు పండితులు (పండిట్ ట్రయినీ) (రెండవగ్రేడు)	రు. 100-5-135	డిటో	ఓరియంటల్ మరియు పండిట్ ట్రైనింగ్ లేక హయ్యర్‌గ్రేడు ట్రైనింగు	16	డిటో
				నింగుకానివారు రు. 100-5-150 (పండితుల ట్రైనింగ్ అయినవారు		
11.	హిందీ పండితులు	రు. 100-5-135	డిటో	హిందీ విశారద ప్రవారక డిప్లొమా సెకండరీ లేక హయ్యరుగ్రేడు ట్రయినింగు	100	డిటో
12.	సంస్కృత పండితులు (రెండవగ్రేడు)	డిటో	డిటో	సంస్కృత ఓరియంటల్ టైటిల్ మరియు పండిట్ ట్రైనింగు లేక, హయ్యరుగ్రేడు ట్రయినింగు	1	డిటో
13.	ఉర్దు మున్షీలు	రు. 100-5-135	డిటో	ఓరియంటల్ టైటిలు (అదిబి. ఇ. పోలిర్) మరియుమున్షీస్ ట్రయినింగు	4	డిటో
14.	డ్రాయింగు టీచర్లు	రు. 80-4-100-5-150	డిటో	డ్రీ హాండ్ అప్లయిడ్ డ్రాయింగ్, హయ్యరుగ్రేడు మరియు టి. డి. సి.. సర్టిఫికెట్లు	37	డిటో
15.	పిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు హయ్యరుగ్రేడు (పురుషులు)	రు. 110-4-180-5-150-7½-180	డిటో	హయ్యరుగ్రేడు సర్టిఫికెట్టు యుండ వలయును	10	డిటో
16.	డిటో (స్త్రీలు)	డిటో	డిటో	డిటో	10	డిటో
17.	హయ్యరుగ్రేడు టీచర్లు	రు. 65-2-95	డిటో	8 వ తరగతి లేక 5వ పారం ప్యాసు అయి ఉండిహయ్యరు గ్రేడు లేక జూనియర్ బేసిక్ ట్రయినింగు నందు ఉత్తీర్ణత పొంది యుండ వలయును	40	డిటో
18.	డ్రాయింగు కమ్ క్రాఫ్ట్ మిస్ట్రెస్సులు	రు. 1-100-5-150	డిటో	హయ్యరుగ్రేడు మరియు డి. డి. సి. హయ్యరు గ్రేడు సర్టిఫికెట్టు మరియు లోయరు గ్రేడులో గవర్నమెంటువారు యిచ్చిన డి. డి. సి. టైలరింగు	2	డిటో
19.	మెడికల్ ఆఫీసర్లు (ఆయుర్వేదిక్)	రు. 110-7½-2-10-320	18 సంవ॥ నుండి 35 సం॥ ల మధ్య	ఎ. క్లాసు జి. సి. ఎ. యస్. జి. సి. ఐ. ఎం. లేక ఎల్. ఐ. యం. ప్యాసు అయి వుండ వలెను	4	డిటో
20.	టూరల్ మెడికల్ ప్రాక్టిషనర్లు (ఆయుర్వేదిక్)	రు. 120 ఫిక్సెడ్	17 సం॥ లు దాటి వుండవలెను	ఎల్. ఐ. ఎం. లేక నాలుగు సం॥ ములు ఇండస్ట్రియల్ నర్సుగా శిక్షణ పొందియుండ వలెను (బి. క్లాసు)	5	డిటో
21.	సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు	రు. 80-4-100-5-150	18 సం॥ నుండి 55 సం॥ లోపు	యల్. సి. సెకండరీగ్రేడు లేక సీనియర్ బేసిక్ ట్రైనింగు ప్యాసుకావలెను	150	డిటో 21-7-66 ఉ॥ 8 గం॥

(సం.) డి. రామారెడ్డి
కార్యదర్శి
జిల్లా పరిషత్, కృష్ణా.

చిలకలపూడి
21-6-1966

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పశు సంవర్ధకశాఖ, హైద్రాబాద్.

టెండరు నోటీసు

1966-67 సంవత్సరమునకు ప్రభుత్వ డైరీ ఫారం, విశాఖపట్టణమునకు 50 ముర్రా లేదా గ్రేడెడ్ ముర్రాజాతి గేదెలు మరియు 20 క్రాస్‌బ్రెడ్ జెర్సీ ఆవులు; గవర్నమెంటు డైరీ ఫారం, మిర్యాలగూడెం (నల్గొండ జిల్లా) నకు 20 ముర్రా లేదా గ్రేడెడ్ ముర్రాజాతి గేదెలు మరియు 30 ఒంగోలు జాతి ఆవులు సప్లయి చేయుటకు సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1. పశువుల సంఖ్య	:	70 ముర్రా లేదా గ్రేడెడ్ ముర్రా జాతి గేదెలు, 20 క్రాస్‌బ్రెడ్ జెర్సీ ఆవులు, 30 ఒంగోలు జాతి ఆవులు.	
2. ఎస్టిమేటు మొత్తం	:	రు 1,50,000/- లు	
3. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు (తిరిగి ఇవ్వబడనివి)	:	రు 5.10/-	
4. ఎర్నెస్టుమనీ	:	2,000/-	
5. టెండరుదార్లు యిచ్చు తేదీ, టెండర్లు స్వీకరించుటకు టైము, తేదీ	:	గం. 3.00 సాయంత్రం	22-7-1966
6. టెండర్లు తెరచు తేదీ, టైము	:	గం. 3.30	22-7-1966

టెండరు ఫారములు హార్టికి చేసుకొనవలెను. ఇతర వివరములు కావలసిన డైరెక్టరు ఆఫ్ యానిమల్ హస్బెండరీ, లకిడికాపూల్, హైద్రాబాద్ వారి ఆఫీసునందు పనిచేయు దినములలో పొందవచ్చును. టెండరు ఫారములు డైరెక్టరేట్ ఆఫ్ యానిమల్ హస్బెండరీ, లకిడికాపూల్, హైద్రాబాద్‌నుండి పొందవచ్చును.

అతి తక్కువ టెండరు ఆమోదింపబడలేనని డైరెక్టరు ఆఫ్ యానిమల్ హస్బెండరీ ఇందును బైండు కాజాలదు. ఏ కారణం చూపకయే ఏ టెండరునైనా, లేదా అన్ని టెండర్లను నిరాకరించుట, లేదా ఏదైన ఒక టెండరు ఆమోదించుట వగైరా అధికారము డైరెక్టరు ఆఫ్ యానిమల్ హస్బెండరీ వారికి కలదు.

డైరెక్టరు
పశుసంవర్ధకశాఖ (ఆం.ప్ర.)
హైద్రాబాద్

"జాతికి ద్రోహం చేసిన ప్రభుత్వంతో సహకరించం"

పార్లమెంటు అఖిలపక్ష కమిటీకి ప్రధాని ఆహ్వానం తిరస్కరిస్తూ శ్రీ హిరేన్‌ముఖర్జీ స్పష్టీకరణ

కలకత్తా, జూన్ 21

రూపాయి విలువ తగ్గించి జాతీయ ప్రయోజనాలకు ద్రోహం చేసిందేగాక, దానివల్ల ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో సహకరించమనికోరడం అసంగతమని, పార్లమెంటు కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ హిరేన్‌ముఖర్జీ ప్రధాని రాసిన లేఖకు సమాధానం యిస్తూ తెలిపారు.

రూపాయి విలువ తగ్గించి జాతీయ ప్రయోజనాలకు ద్రోహం చేసిందేగాక, దానివల్ల ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో సహకరించమనికోరడం అసంగతమని, పార్లమెంటు కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ హిరేన్‌ముఖర్జీ ప్రధాని రాసిన లేఖకు సమాధానం యిస్తూ తెలిపారు.

రూపాయి విలువ తగ్గించు వల్ల ధరలు పెరుగకుండా చూసేందుకు ప్రభుత్వం తీసుకునే చర్యల వివరణలో ప్రభుత్వానికి సహకరించేందుకు అఖిలపక్ష పార్లమెంటు కమిటీలో ఉండవలసినదిగా కోరుతూ ప్రధాని పంపిన ఆహ్వానాన్ని తిరస్కరిస్తూ శ్రీ హిరేన్ ముఖర్జీ లేఖ వ్రాశారు.

"రూపాయి విలువ తగ్గిస్తూ ప్రభుత్వం చేసినదానిని నిర్ణయం దారుణమైనదనగ, అక్రమమైనదనే మా పార్టీభావిస్తున్నది. రూపాయి విలువతగ్గిస్తూ మీరు చేసిన నిర్ణయం మీరుచేసిన అత్యధిక సంఖ్యాలన్నింటికంటే ఘోరమైంది. ఇది జాతి ప్రయోజనాలకు ద్రోహం చేయడమేగాక ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసింది. ఇక్కడ ప్రత్యేకంగా నేను పేర్కొనవలసిన అవసరం లేదు.

రూపాయి విలువ తగ్గింపువల్ల అత్యంత ప్రమాదకరమైన పరిణామాలు ఏర్పడగలవని మా పార్టీ ఆందోళన చెందుతున్నది. మనదేశాన్ని అత్యంత దారుణమైనదెబ్బతీసిన ప్రభుత్వం, తద్వారా ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి తనతో సహకరించమంటే మేమేమని చేయగలం. రూపాయి విలువ తగ్గించబోమని అనేకసార్లు ప్రభుత్వం పార్లమెంటుకు హామీ యిచ్చింది. కానీ అదే పార్లమెంటును మూలకునెట్టి ప్రభుత్వం తన నిర్ణయం గైకొన్నది. ఇప్పుడేమో తన అఖిలపక్ష కమిటీ మీకు సహాయం చేస్తుందని, మీరు భావిస్తున్నారు. యిదంతా నాకు ఆపహాస్యంగా గోచరిస్తున్నది. అని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

మైసూరు సత్యాగ్రహం

ప్రదర్శకులపై పోలీసు కాల్పులు

ఆందోళన ఉధృతి

బెంగుళూరు, జూన్ 21

దేవనగిరి స్టేషన్ వద్ద ప్రయాణీకులను రైళ్ళలో ప్రవేశించ నీయకుండా అడ్డుకుంటున్న 10 వేల మంది ప్రజాసీకంపై పోలీసులు నేడు గాలిలోకి కాల్పులు జరిపారు. ఆంతకుముందుగా లాఠీచార్జీ బాష్పవాయు ప్రయోగం జరిపినప్పటికీ ప్రజలు చెదిరిపోనందునకాల్పులు జరిపారని తెలియవచ్చింది.

1000 మంది సత్యాగ్రహుల అరెస్టు

మైసూపలోని ధార్వార్, బెల్గాం రెండు జిల్లాలలోనే నేడు వేయిమందికి పైగా సత్యాగ్రహులు అరెస్టు అయ్యారు.

నిప్పాణీలో వేయి మంది నేడు బస్సుల రాకపోకలను నిలుపుచేస్తూ సత్యాగ్రహం జరిపారు. ఈ సత్యాగ్రహంలో 300 మంది మహిళలు కూడ పాల్గొన్నారు.

ఇక్కడ సత్యాగ్రహాన్ని బలపరుస్తూ 30 వేల మంది ప్రదర్శన జరిపారు.

షిమోగాలో 46 మంది కన్నడ దామ్ బాలంటీర్లు ప్రయాణీకుల రైలును నిలుపు చేయడానికి ప్రయత్నించగా పోలీసులు వారిని అరెస్టు చేశారు.

శ్రీ నిజలింగప్ప రాజీనామా చేయాలని డిమాండ్

కేంద్ర కాంగ్రెసు కార్యవర్గ నిర్ణయానికి నిరసనగా మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప రాజీనామా చేయాలని ప్రదర్శకులు బలంగా డిమాండు చేశారు.

ఆస్ట్రేలియా ప్రతిపక్ష నాయకునిపై కాల్పులు

సిడ్నీ, జూన్ 21

ఆస్ట్రేలియా ప్రతిపక్ష నాయకులు ఆర్థర్ కాల్‌వెల్‌పై ఒక యువకుడు నేటి రాత్రి కాల్పులు జరిపాడు.

ఆయన పార్లమెంటులో విదేశాంగ యుద్ధంపై తన ప్రసంగాన్ని ముగించి, తన కారులో ప్రవేశిస్తుండగా ఆ యువకుడు కాల్పులు జరిపాడు.

ఆయనకు గాయాలు తగిలాయి. ఆయన పరిస్థితి సంతృప్తికరంగానే వుంది.

కాల్పులు జరిగిన వెంటనే కాల్‌వెల్ ఆసుపత్రిలో కన్నుమూశారు. ఆయనపై కాల్పులు జరిపిన యువకుడ్ని 100 గజాల దూరంలో పట్టుకున్నారు. తరువాత అతనిని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు.

కాల్‌వెల్ వయస్సు 69 సంవత్సరాలు.

నేపాల్‌లో కొన్ని జిల్లాల్లో తిండిగింజలు కొరకు రకరకాలు పడుతున్న ప్రజలు కాట్మండు నగరానికి వలస వస్తున్నారు.

విశాఖపట్నంలో ప్రధాని ముందు ప్రదర్శన

ఉక్కు ఫ్యాక్టరీపై అఖిలపక్ష సమితి నిర్ణయం

విశాఖపట్నం, జూన్ 22

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విశాఖపట్నానికి యీ నెల 25వ తేదీన వచ్చినపుడు 5 వ ఉక్కు కర్మాగారాన్నిముక్కలు చేయకుండా విశాఖపట్నంలోనే నెలకొల్పుతామని నిర్వివాదంగా ప్రకటించాలని కోరుతూ ఒక మహాజరును సమర్పించాలని నిన్న యిక్కడ సమావేశమయిన అఖిలపక్ష సమితి నిర్ణయించింది. శ్రీ తెన్నేటి విశ్వనాథం ఎం. ఎల్. ఏ. గారు రాయబారవర్గానికి నాయకుడుగా వుండాలని వారుగాక శ్రీ యం. వి. భద్రం (యం. పి; కమ్యూనిస్టుపార్టీ), శ్రీ యస్. వైడితల్లి నాయుడు (స్వతంత్రపార్టీ) శ్రీ సింగపరపు జోగ్యారావు (కాంగ్రెస్); శ్రీ కె. ఎస్. ఎ. ఎస్. రాజు (జనసంఘం) శ్రీ సత్తిపల్లి సోమయాజులు ఎం. ఎల్. సి (ఇండిపెండెంటు) శ్రీ కె. ఎస్. దత్తు (వర్కర్స్ట్రయిబులు). శ్రీ బుద్ధిరాజు శ్రీనివాస మల్లికార్జునరావు (కార్మికనాయకులు) గారలు సభ్యులుగా మొత్తం 8 మందితో మహాజరు సమర్పించవచ్చిన రాయబారవర్గంగా యేర్పడుతూనూ తీర్మానించారు.

మహాజరు సమర్పించాలని చర్చించి తుది రూపమిచ్చారు.

ప్రధాని విమానాశ్రయంనుండి గవర్నరు బంగాళాకు వెళ్ళే దారిలోనూ, తిరిగి విశాఖపట్నం నగర సభ స్థలానికి చేరుకొనే దారిలోనూ, యువజనులూ విశాఖపట్నంలోనే పెద్ద ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు నిర్ణయించండి" అనే మాటలుగల అట్టలు పట్టుకొని ప్రదర్శన చేయాలని, వివిధ సంఘాలవారు ప్రధాని స్వాగతానికి చేస్ రోడ్ వ్యాపారు. ఆర్పీలలో ఉక్కు ఫ్యాక్టరీస్థాపనకైతే దీనిపాంతు ప్రధానంగా పుండాలని నిర్ణయించారు.

సుమారు 2000 మంది ప్రదర్శకుల్ని సమీకరించడానికి యిక్కడ కార్మిక సంఘాలవారు ప్రయత్నిస్తున్నారు.

ఇదిలా వుండగా కలెక్టరు శ్రీ అబీద్ హుసేన్‌గారు 17 వ తేదీ సాయంత్రం కలెక్టరు కార్యాలయంలో వివిధ పార్టీల ప్రతినిధుల్ని సమావేశపరచి ప్రభుత్వం తరపున చేస్తోన్న యేర్పాట్లను తెలిపి, అన్ని పక్షాల సహకారాన్ని కోరారు.

విశాఖపట్నంలో ప్రధాని ముందు ప్రదర్శన

ఉక్కు ఫ్యాక్టరీపై అఖిలపక్ష సమితి నిర్ణయం

విశాఖపట్నం, జూన్ 22

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విశాఖపట్నానికి యీ నెల 25వ తేదీన వచ్చినపుడు 5 వ ఉక్కు కర్మాగారాన్నిముక్కలు చేయకుండా విశాఖపట్నంలోనే నెలకొల్పుతామని నిర్వివాదంగా ప్రకటించాలని కోరుతూ ఒక మహజరును సమర్పించాలని నిన్న యిక్కడ సమావేశమయిన అఖిలపక్ష సమితి నిర్ణయించింది. శ్రీ తెన్నేటి విశ్వనాథం ఎం. ఎల్. ఏ. గారు రాయబారవర్గానికి నాయకుడుగా వుండాలని వారుగాక శ్రీ యం. వి. భద్రం (యం. పి; కమ్యూనిస్టుపార్టీ), శ్రీ యస్. వైడితల్లి నాయుడు (స్వతంత్రపార్టీ) శ్రీ సింగపరపు జోగ్యారావు (కాంగ్రెస్); శ్రీ కె. ఎస్. ఎ. ఎస్. రాజు (జనసంఘం) శ్రీ సత్తిపల్లి సోమయాజులు ఎం. ఎల్. సి (ఇండిపెండెంటు) శ్రీ కె. ఎస్. దత్తు (వర్కర్స్ట్రయిబులు). శ్రీ బుద్ధిరాజు శ్రీనివాస మల్లికార్జునరావు (కార్మికనాయకులు) గారలు సభ్యులుగా మొత్తం 8 మందితో మహాజరు సమర్పించవచ్చిన రాయబారవర్గంగా యేర్పడుతూనూ తీర్మానించారు.

మహాజరు సమర్పించాలని చర్చించి తుది రూపమిచ్చారు.

ప్రధాని విమానాశ్రయంనుండి గవర్నరు బంగాళాకు వెళ్ళే దారిలోనూ, తిరిగి విశాఖపట్నం నగర సభ స్థలానికి చేరుకొనే దారిలోనూ, యువజనులూ విశాఖపట్నంలోనే పెద్ద ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు నిర్ణయించండి" అనే మాటలుగల అట్టలు పట్టుకొని ప్రదర్శన చేయాలని, వివిధ సంఘాలవారు ప్రధాని స్వాగతానికి చేస్ రోడ్ వ్యాపారు. ఆర్పీలలో ఉక్కు ఫ్యాక్టరీస్థాపనకైతే దీనిపాంతు ప్రధానంగా పుండాలని నిర్ణయించారు.

సుమారు 2000 మంది ప్రదర్శకుల్ని సమీకరించడానికి యిక్కడ కార్మిక సంఘాలవారు ప్రయత్నిస్తున్నారు.

ఇదిలా వుండగా కలెక్టరు శ్రీ అబీద్ హుసేన్‌గారు 17 వ తేదీ సాయంత్రం కలెక్టరు కార్యాలయంలో వివిధ పార్టీల ప్రతినిధుల్ని సమావేశపరచి ప్రభుత్వం తరపున చేస్తోన్న యేర్పాట్లను తెలిపి, అన్ని పక్షాల సహకారాన్ని కోరారు.

రూపాయి విలువ తగ్గింపుకు వ్యతిరేకంగా

విజయవాడలో ప్రధాన మంత్రికి నల్లజండాల ప్రదర్శన కుసన్నాహం

ధరల నిరోధక అఖిలపక్ష సదస్సు నిర్ణయం

విజయవాడ, జూన్ 22

అమెరికన్ సామ్రాజ్యవాదుల ఒత్తిడికి లొంగిపోయి రూపాయి విలువను తగ్గిస్తూ భారత ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయంవల్ల ఏర్పడిన దుష్పరిణామాలు ప్రజలవ్యక్తిగత ప్రభుత్వ వ్యవస్థకి తీసికొని వచ్చేందుకు, శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం అమలు జరుపుతున్న దివాళాకోరు విధానాలకు వ్యతిరేకంగానూ, ఈ నెల 25 న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విజయవాడను సందర్శించి సమ్మతు నల్లజెండాల నిరసన ప్రదర్శన జరపటానికి అధికధరల నిరోధక అఖిలపక్ష సమితి నిర్ణయించుకొన్నది.

అధిక ధరల నిరోధక అఖిలపక్ష సమితి సభ్యులు నేడిక్కడ సమావేశమై పై నిర్ణయాన్ని గైకొన్నారు.

రూపాయి విలువను తగ్గించిన ఫలితంగా విజయవాడలో అన్ని వస్తువుల ధరలు గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా తాము ఎంతటి తీవ్ర పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందోనని పట్టణ ప్రజలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

అధిక ధరల నిరోధక అఖిలపక్ష సమితిలో కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు-కమ్యూనిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీ, ప్రజాపార్టీల ప్రతినిధులు, ఏ పార్టీకి చెందని పట్టణ ప్రముఖులు ఉన్నారు.

ఈ నిరసన ప్రదర్శన సందర్భంగా 25 వ తేదీ సాయంత్రం 6 గంటలకు న్యూ ఇండియా చౌక్‌వద్ద బహిరంగసభ జరుగుతుంది.

నేపాల్ ప్రభుత్వ యిన్ఫర్మేషన్ శాఖ మంత్రి శ్రీ భువన్‌లాల్ ప్రధాన్ రాజీనామా రాజా మహేంద్ర ఆమోదించారు.

భుట్టో విధానాన్ని మార్చుకోవాలి

పాకిస్తాన్‌కు కొలంబో పత్రిక హితవు

కొలంబో, జూన్ 20

పాకిస్తాన్ ప్రభుత్వం నుండి భుట్టో వైదొలగడంతో, అక్కడ పరిస్థితులు కొంత దారుణస్థాయని నేన్ పత్రిక తన అభిప్రాయాన్ని తెలియజేసింది.

"పెకింగుతో యేకమై, భారత పాకిస్తాన్ యుద్ధాన్ని తెచ్చిపెట్టిన భుట్టో వైదొలగారు. ఆయన స్థానంలో వచ్చేవారు చైనాతో సంబంధాలు మాని అందుకు బదులుగా ఏ దేశం నమ్మకమైన స్నేహితుడో ఎంపికచేసుకోవాలి. గత రెండు సంవత్సరాలుగా పాకిస్తాన్ అనుసరించిన అవకాశవాదాన్ని మనుకోవాలి అని ఆ పత్రిక తన సంపాదకీయంలో తెలియజేసింది.

అదే సమయంలో కొలంబోలోని పాకిస్తాన్ హైకమిషనరు భుట్టో నిర్గమనంవల్ల పాకిస్తాన్ విదేశాంగ విధానంలో ఎట్టిమార్పు ఉండదని పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ చేసిన ప్రకటన పూర్తి పాఠాన్ని వివిధ కార్యాలయాలకు పంపారు.

హార్లమెంటు సభ్యుని రాజీనామా

బీజాపూర్, జూన్ 22

కాంగ్రెస్ కేంద్ర కార్యవర్గ నిర్ణయానికి నిరసనగా కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు లాఖారామ్‌మాలె (బీజాపూర్), శాసనమండలి సభ్యులు అప్పల్ దీపె నిన్న తమ పదవులకు రాజీనామా లిచ్చారు.

నిన్న యిక్కడ హార్లీ వెళుతున్న రైలును అడ్డగించిన 23 మంది సత్యాగ్రహుల్ని అరెస్టు చేశారు.

Andhra University Colleges, Waltair.

ADMISSION NOTIFICATION.

It is hereby informed that the last date for the receipt of applications for admission into all the courses including Engineering and Technology of University Colleges has been extended from 25th June to 4th July 1966.

R. RAMANADHAM,
Principal.

కేరళ టీచర్ల సమ్మెకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుని సమర్థన

పాఠశాలల మూసివేత ఉద్యమ ఐక్యతకు తొలి విజయమని కన్వీనర్ ప్రకటన

కొట్టాయం, జూన్ 21

కేరళ ఉపాధ్యాయుల న్యాయమైన, సక్రమమైన కోర్కెలను అంగీకరించడం ద్వారా, విద్యారంగంలో శాంతిని పునరుద్ధరించాలని కేరళప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. యం. చాండీ నేడు హోంమంత్రి శ్రీ నందా, కేరళ గవర్నరు శ్రీ భగవాన్ సహాయలకు తంతి ద్వారా తెలియజేశారు.

జూన్ 22 నుండి పాఠశాలలన్నిటినీ నిరవధికంగా మూసివేస్తూ, అధికారులు ఉత్తర్వులు జారీ చేయడం ఉపాధ్యాయుల ఐక్యతకు తొలి విజయమని ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి కన్వీనరు ఒక ప్రకటనలో తెలిపారు.

ఉపాధ్యాయులు తలపెట్టిన సమ్మె దృష్ట్యా పాఠశాలలను నిరవధికంగా మూసివేస్తూ, అధికారులు తీసుకొన్న చర్య ఫలితంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితిని తొలగించవలసిందిగా శ్రీ చాండీ తన తంతిలో పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల ఆందోళనను పరిష్కరించడంగా పాఠశాలలను నిరవధికంగా మూసివేయాలని ఆలోచించడం అవివేకమని అయన ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వం తీసుకొన్న అసహ్యవైఖరిని ఆయన ఖండించారు. ఉపాధ్యాయులను మొత్తంగా రాష్ట్ర వ్యాపిత ఆందోళనకు నెట్టడానికి యీ వైఖరి దారితీసింది అని ఆయన తెలిపారు

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, సాధ్యమైనంత త్వరగా పాఠశాలలను తెరవాలని ఆయన కేంద్ర ప్రభుత్వా

ది ఆంధ్రా ప్రావిన్షియల్ స్థాపితము: సం॥ 1945

హోమియోపతిక్ మెడికల్ కాలేజి అండ్ హాస్పిటల్

గుడివాడ (కృష్ణాజిల్లా) ఆంధ్రప్రదేశ్

D.H.M.S. Diploma Course

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారిచే రికగ్నైజు చేయబడి, స్టేట్ అండ్ సెంట్రల్ గవర్నమెంటువారివల్ల ఆర్థిక సహాయము పొందుచున్నది.

వ్యవస్థాపకులు: కీ.శే. డాక్టరు యం. గురురావు P.G.H. (U.S.A)

ప్రిన్సిపాలు : డాక్టరు యం. కుటుంబరావు M.B.B.S. D.H.M.S

ది 4-7-1966 న తెరువబడి, D.H.M.S. డిప్లొమా కోర్సు ప్రారంభింపబడును. ప్రవేశార్హత: కనీసము S.S.L.C. లేక మెట్రిక్ పాసై యుండవలెను. 4 సంవత్సరముల కోర్సు. డిస్పెన్సరీ, ఫిజియాలజీ, ఫార్మసీ, లేబరేటరీలు, పెథాలజీ, ఎక్స్‌రే లేబరేటరీ మొదలగు అన్ని ఏర్పాట్లు సమకూర్చాయి. గంజాయి, విద్యార్థులకు రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్, పెనుకబడిన జాతులు, కులములవారికి, రాజకీయ బాధితుల పిల్లలకు, ఉపాధ్యాయుల పిల్లలకు స్కాలరు షిప్పులు, మెరిట్ స్కాలరుషిప్పులు, కేంద్రమునుండి అప్పులు వగైరా పొందవచ్చును. ఈ కాలేజీలో ఉత్తీర్ణులై డిప్లొమా పొందినవారు గవర్నమెంటు, మునిసిపల్, జిల్లా పరిషత్, రూరల్ హోమియోపతిక్ డిస్పెన్సరీలలో నియమింపబడుటకు అర్హులు. మరియు యీ డిప్లొమా లండన్ హోమియోపతిక్ పేథలీజీవారిచే రికగ్నైజు చేయబడినందున, యీ డిప్లొమా హోల్డర్లు లండన్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ ఆఫ్ హోమియోపతీ చదువుటకు అర్హులు. యీ డిప్లొమా పొందినవారు పట్టబద్రుల నియోజకవర్గ ఎన్నికలలో పాల్గొనుటకు అర్హులు. స్త్రీలకు కొలది సీట్లు మాత్రమే కలవు. ఉన్నత విద్యార్హత గలవారికి ప్రాధాన్యత యివ్వబడును.

ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారములకొరకు ఈ దిగువ అడ్రసుకు ఒక రూపాయి మనీఆర్డరు చేయవలయును.

డాక్టరు ఇ. రామగోపాలరావు,
రిజిస్ట్రారు.

IMPORTANT BOOK OF LENIN IN TELUGU

THE REVOLUTIONARY PHASE

V. I. Lenin

Articles and speeches on errors made by the "Left Communists" at the time of signing the Treaty of Brest

This collection is a splendid indication of how necessary it is for revolutionary parties always to be guided in their tactics not by immutable abstract principles but by the realities of the moment, revolutionary wisdom and the mood of the people

Place your orders with:

Visalaandhra Publishing House

Eluru Road Centre : Vijayawada 2

Visalaandhra Book House

Sultan Bazar : Hyderabad.

ADMARK

"ప్యాస్"కు చిహ్నము

"శ్రీ గిరిజా"

"శ్రీ గిరిజా గైడ్సు"

3, 4, 5 తరగతులకు

ప్రతి తరగతికి అన్ని సబ్జెక్టులో శ్రేష్ఠమైనవి!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్లు మరియు భవనములశాఖ అమ్మకపు నోటిఫికేషన్

ఇందుమూలముగా తెలియపర్చునదేమనగా డిపార్టుమెంటుకు చెందిన, స్క్రాప్లు, ట్యూబులు లేకుండా Dor-man ఇంజన్ నెం. 60353 బిగింపబడిన హాలసన్ ఎయిర్ కంప్రెస్సర్ నెం. 21275, 14-7-1966 వ తేదీ ఉదయం 11 గంటలకు, అసిస్టెంటు ఇంజనీరు (ఆర్. బి) టి&యం నంబర్ డివిజన్, విజయవాడవారిచే బహిరంగ వేలములో అమ్మబడును.

ప్రభుత్వపు పాట రు. 1,000/- ల తో ప్రారంభమగును. పాటలో పాల్గొనదలచిన వారు పాటలో పాల్గొనేముందుగా అసిస్టెంటు ఇంజనీరు (ఆర్&బి) టి & యం నంబర్ డివిజన్, విజయవాడవారికి రు 250/-లు డిపాజిట్ చెల్లింపవలయును. ఎన్నికకాని పాటదారులకు పాట అయినవెంటనే డిపాజిట్ మొత్తములు తిరిగి యివ్వబడును.

పబ్లిక్ పరిశీలనార్థం పనిచేయు రోజులలో ఉదయం 11 సాయంత్రం 5 గంటల మధ్య ప్లాంటు తెరచివుంచబడును.

ఎన్నిక కాబడిన పాటదారు తన పేరపాట కొట్టివేసిన వెంటనే పాట మొత్తములో ¼ వంతు డబ్బు చెల్లింపవలయును. మిగతా మొత్తము అతనికి తెలియపర్చబడిన 30 దినములలోపు చెల్లింపవలయును.

ఇతర అమ్మకపు షరతులు, ఎ. పి. డబ్లు 'డి' కోడ్ యొక్క అనుబంధం X ప్రకారం అసిస్టెంటు ఇంజనీరు (ఆర్&బి) టి&యం నంబర్ డివిజన్, విజయవాడవారి ఆఫీసులో కట్టిన నోటీసుబోర్డులో చూచుకోవచ్చును.

యస్. యస్. శాస్త్రి
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్&బి)
టి&యం. డివిజను, విజయవాడ-2

వివేకానంద స్మారక మందిరం నిర్మాణం మైసూరు ప్రభుత్వంచే లక్ష రూపాయల విరాళం

బొంబాయి, జూన్ 20

వివేకానంద స్మారకమందిరం నిర్మాణానికి మైసూరు ప్రభుత్వం ఒక లక్షరూపాయలు విరాళంగా యిచ్చినట్లు వివేకానంద స్మారక మందిర నిర్మాణకమిటీ నేడిక్కడ తెలియజేసింది.

ఇంతకుముందు పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం లక్షన్నర రూపాయలు విరాళంగా యిచ్చాయి.

వివేకానంద స్మారక మందిరంనిర్మాణం 1969 నాటికి పూర్తి కాగలదని దాని నిర్మాణానికి 40 లక్షల రూపాయలు వ్యయం కాగలదని కమిటీ తెలియజేసింది.

ఇప్పటికి సుమారు పదిలక్షలు సమకూరింది.

వ్యవసాయ పనుపులధరలు

విజయవాడ, జూన్ 22

విజయవాడ రీజనల్ అసిస్టెంటు మార్కెటింగ్ డైరెక్టరు 21 వ తేదీ నాడు అందచేసిన వుత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220½ పౌనులు.

ధాన్యం

		75 కి.	100 కి.
నంబర్లు :	విజయవాడ	రు. 35-25	47-00
,,	కాకినాడ	35-25	47 00
,,	చిత్తూరు	35-25	47-00
అక్కుపట్టు:	విజయవాడ	27-25	37-00
,,	తాడేపల్లిగూడెం	27-25	37-00
,,	కాకినాడ	27-25	37-00
,,	ఆముదాల వలస	27-25	39-00
నన్నుకృష్ణరాటుకలు :	తాడేపల్లిగూడెం	32-25	43-00
నన్నాలు :	ఆముదాలవలస	32-25	43-00
మొలకొలుకులు :	నెల్లూరు	35-25	47-00

		100 కి
నంబర్లు :	విజయవాడ	76-02
,,	కాకినాడ	76-02
అక్కుపట్టు :	విజయవాడ	63-45
,,	తాడేపల్లి గూడెం	63-45
,,	కాకినాడ	63-45
,,	ఆముదాల వలస	63-45
నన్నుకృష్ణరాటుకలు :	తాడేపల్లి గూడెం :	69-73
నంబర్లు :	చిత్తూరు	—
నన్నాలు :	ఆముదాలవలస	69-73
మొలకొలుకులు :	నెల్లూరు	76-02

పేరుశనగ

కాయలు	విజయవాడ	134-78
,,	నంద్యాల	—
,,	ఆదోని	165-00
,,	విజయనగరం	158-33
పప్పు	విజయవాడ	202-50
,,	నంద్యాల	212-00
,,	ఆదోని	216-00
,,	విజయనగరం	224-00
నూనె	విజయవాడ	444-60
,,	నంద్యాల	440-00
,,	ఆదోని	437-00
,,	విజయనగరం	446-66

అపరాలు

		పాతవి	కొత్తవి
కందులు :	విజయవాడ		78-00
,,	గుంటూరు		80-00
,,	ఆముదాలవలస	—	—
మినుములు :	విజయవాడ		93-00
,,	గుంటూరు		97-00
,,	ఆముదాలవలస		80-00
పెసలు	విజయవాడ		93-00
,,	గుంటూరు	94-00	100-00
,,	ఆముదాలవలస		92-50
శనగలు :	విజయవాడ		125-00

కొన్నలు

అనంతపురం	తెల్లని	61-21
నంద్యాల	పచ్చని	50-10

బెల్లం

హిందుపురం :	మొదటిరకం	103-00
,,	మూడవరకం	77-00
చిత్తూరు	మొదటిరకం	78-00
,,	మూడవరకం	57-00

జీడిపప్పు

నేటిపాలెం	అమెరికన్ రకం	1010-90
,,	దేశవాళి	731-31
,,	బద్దలు	700-00
,,	ముక్కలు	600-00

మిర్చి

జి. 2. ఒకటవ రకం గుంటూరు	410-00
జి. రెండు 2. వ రకం ,,	400-00
జి. 2. వర్ల రకం	400-00

నెయ్యి

	పల్నాటు	దేశవాళి
గుంటూరులో	780-00	790-00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి :	పాతవి
విజయవాడ :	320-00	350-00
రాజమండ్రి :	250-00	300-00
పాలకొల్లు :	300-00	325-00

పసుపు

దుగ్గిరాలలో :	కొమ్ములు	103-25
,,	కొమ్ములు	116-50
,,	దుంపలు	96-00
కడపలో :	కొమ్ములు	101-00
,,	దుంపలు	86-00

జనపనార

విజయనగరం :	మొదటిరకం	123-60
	రెండవరకం	125-92
	మూడవరకం	120-57
ఆముదాలవలసలో :		
	మొదటిరకం	120-00
	రెండవరకం	115-00
	మూడవరకం	110-00

అందరూ చూసి తీరవలసిన రామాయణంలోని రసవత్తర గాథ

2 వారం

అమరావతి చిత్రా

పాదుకా పట్టాభిషేకము

సంగీతం ఘంటసాల దర్శకత్వం టెక్నికలర్ యూనిట్

అమరాజీత రిలీజ్

VIJAYA

అపురూపమైన జానపద చిత్రమని పత్రికలూ ప్రజలూ ప్రశంసిస్తున్న-

ఈ చిత్రంలో పాటలు జనాలు, మాటలు నాన్ స్టాప్ ఎక్స్‌ప్రెస్ రైలులా పరుగెత్తిస్తాయి. ఆంధ్రపత్రిక

ఆద్యంతం కత్తియుద్ధాలు, గుర్రపు స్వారీలతో ప్రేక్షకులలో ఉత్కంఠత, హుషారు గొలుపుతుంది. విశాలాంధ్ర

నవ్యతా, నాణ్యతా ఉన్న చిత్రం. పాటలన్నీ వినసొంపుగా వున్నాయి. దర్శకుని ప్రతిభ ప్రతిబింబిత మవుతుంది. ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రేక్షకునిలో ఉద్వేగం, ఉత్సుకత, ఉత్కంఠత కల్గిస్తుంది. ఆంధ్రజ్యోతి

కథాకథనంలో ఎన్నో కొత్త పుంతలు, కొత్త ఘట్టాలు, నిర్మాణ బాహుళ్యాలు గోచరిస్తున్నాయి. కాగడా

4 వారం

బాక్సాఫీసు బ్రహ్మ విఠలాచార్య కొత్త చిత్రం ప్రపంచ సినిమా చరిత్రలో నిలిచిపోతుంది. ఆంధ్రజ్యోతి

సంగీత సాహిత్యాలను సమన్వయించిన మహత్తర జానపద చిత్రం. సినిమా

శుభంకరుడు చూచి నెత్తిగల పిల్లి, సారు, భళారే వరమివుతుంది. ఎన్టీఆర్ రామారావు, రాజశ్రీ కాంచనల నటన నిండు నిచ్చింది. ఆంధ్రపత్రిక

శ్రీ విఠల్ ప్రొడక్షన్సు వారి

అగ్నిబరాటా

రచన: G. కృష్ణమూర్తి & కం॥
సంగీతం: విజయాకృష్ణమూర్తి
కెమెరా: వరదరాజ్
కొడైరెక్టర్: K.V.R. ఆచార్య
కొప్రొడ్యూసర్: B.V. శ్రీనివాస్
నిర్మాత-దర్శకుడు:
B. విఠలాచార్య

పూర్ణా రిలీజ్

NAVRANG

పద్మనాభం రేఖా & మురళీ ఆర్ట్స్

పాట్టిప్లీడరు

దర్శకత్వం: K. హేమాంబరధరరావు
నిర్మాత: B. పురుషోత్తం
రచన: భమిడిపాటి రాధాకృష్ణ
సంగీతం: కోదండపాణి
స్టూడియో ప్రసాద్
వాణి రిలీజ్

వ. రాజు

పద్మనాభం శరవేగంతో తయారవుతుంది!

రేఖా అండ్ మురళీ ప్రొడక్షన్స్

శ్రీ శ్రీ శ్రీ

మర్యాద రామన్న

మహత్తర జానపద చిత్రం

VIJAYA

విశాలాంధ్ర నిర్వాహక సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కొత్తపల్లి కాశీగోపాలరావు, స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్, విజయవాడ-4. ప్రధాన సంపాదకులు ఏటుకూరు బలరామమూర్తి.